Crime Mirror QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్
20-1-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 69

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## మరోసారి ఏసీబీ పిలుపులు?

### ఫార్ములా ఈ రేస్ కేసులో విచారణ

### కేటీఆర్ తదితరులకు త్వరలో నోటీసులు

హైదరాబాద్: ఫార్ములా ఈ రేస్ కేసులో నిందితులను మరోమారు విచారణకు పిలవాలని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. ఏ-1గా ఉన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుతో పాటు ఏ-2.. ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ-3.. హెచ్ఎండీఏ మాజీ సీఈ బీఎల్ఎన్ రెడ్డిలకు నోటీసులు జారీ




2లో

## డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిందే



- ఆర్థిక వ్యవస్థ గాడిన పడాలంటే అదొక్కటే మార్గం.. బీఆర్ఎస్, కాంగ్రెస్ రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్నాయి
- 6 గ్యారెంటీలు అమలయ్యాకే రాహుల్ రాష్ట్రానికి రావాలి
- బీజేపీతోనే తెలంగాణలో ప్రజా పాలన సాధ్యం: కిషన్‌రెడ్డి

2లో

## రూ.450 కోట్లతో హైదరాబాద్‌లో

# నిర్మాణానికి అంగీకారం

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో సింగపూర్ కంపెనీ క్యాపిటల్ ల్యాండ్ ప్రకటన
- ఈ సంస్థకు హైదరాబాద్‌లో ఇప్పటికే 3 యూనిట్లు
- ముగిసిన సీఎం సింగపూర్ పర్యటన రాష్ట్రానికి రూ.3,950 కోట్ల పెట్టుబడులు
- నేడు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కు రేవంత్ బృందం
- ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సుకు హాజరు
- దావోస్‌లో పెట్టుబడులపై భారత్ భారీ ఆశలు
- సదస్సుకు ఐదుగురు కేంద్ర మంత్రులు, ముగ్గురు సీఎంలు, 100కు పైగా సీఈవోలు



హైదరాబాద్: రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మరో భారీ ఐటీ పార్కు ఏర్పాటు కానుంది. రూ.450 కోట్లతో కొత్త ఐటీ పార్కును ఏర్పాటు చేసేందుకు సింగపూర్‌కు చెందిన క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకు వచ్చింది. సుమారు 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో ఈ ఐటీ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. బ్లూచిప్ కంపెనీలు కోరుకునే ప్రీమియం సదుపాయాలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేలా అన్ని సౌకర్యాలు ఈ ఐటీ పార్కులో ఉండనున్నాయి. సింగపూర్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ.. హైదరాబాద్‌లో తమ పెట్టుబడుల నిర్ణయాన్ని ప్రకటించింది.

- మిగతా 2వ పేజీలో



# ఏపీకి పూర్వవైభవం తెస్తాం

- గత పాలనలో అంతా విధ్వంసం
- వెంటిలేటర్ నుంచి బయటపడ్డాం
- కేంద్రం ఆక్సిజన్ ఇచ్చి ఆదుకుంది
- ఉక్కుకు 11,440 కోట్ల సాయం
- రైల్వే జోన్‌కు మోదీ శంకుస్థాపన
- అమరావతి, పోలవరం పూర్తిచేస్తాం
- ఏపీ పునర్నిర్మాణంలో అమిత్ షా సూచన సంతృప్తినిచ్చింది: సీఎం

రాష్ట్రాభివృద్ధికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం అద్భుతంగా సహకరిస్తోంది. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే నెంబర్ వన్ కావాలన్న ప్రధాని మోదీ ఆకాంక్షలో భాగస్వామి అయ్యేందుకు మరింత తోడ్పాటు అవసరం. రాష్ట్రంలోనూ 2047 విజన్ లక్ష్యంగా పెట్టుకున్నాం.

**- ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి, : కేంద్రం సహకారంతో రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకొస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికల నాటికి రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయి, వ్యవస్థలు దెబ్బ తిని వెంటిలేటర్‌పై ఉందని.. ప్రజలు 93 శాతం స్ట్రైక్ రేట్‌తో ఇచ్చిన విజయంతో కేంద్రం ఆక్సిజన్ అందించి ఆదుకుందన్నారు. వెంటిలేటర్ నుంచి బయటపడ్డాం కానీ ఇంకా కోలుకోలేదన్నారు. ఎన్నికల ముందు పది లక్షల కోట్లకు పైగా అప్పులు..

- మిగతా 2వ పేజీలో

## రాష్ట్రాన్ని ఎన్డీయే కూటమి కాపాడుతోంది

### ప్రతి పంచాయతీలోనూ 'విపత్తు' బృందాలు

### ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేస్తే, ఎన్డీయే కూటమి రాష్ట్రాన్ని కాపాడుతోంది. మరోసారి వైసీపీ అధికారంలోకి వచ్చుంటే ఆ విపత్తును ఊహించుకోలేం.

**- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**



అమరావతి,:రాష్ట్రానికి ఆర్నెల్లలోనే భారీ సాయం అందించిందంటూ కేంద్రానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఎం చంద్రబాబుతో కలసి ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ.. విపత్తు నిర్వహణ గ్రామ స్థాయిలో జరగాలని, ప్రతి పంచాయతీ పరిధిలో అత్యవసర సమయంలో స్పందించే బృందాలు అవసరమన్నారు. అమిత్ షా సూచన మేరకు పంచాయతీరాజ్ దీనిపై పటిష్ఠ కార్యాచరణతో ముందుకు వెళ్తుందన్నారు. విశాలమైన సముద్ర తీరం గల ఏపీలో కేంద్రం విపత్తుల నిర్వహణ సంస్థను

- మిగతా 2వ పేజీలో



2లో

# ఊళ్ల నుంచి హైదరాబాద్

- 65వ నంబరు జాతీయ రహదారిపై వాహనాల రద్దీ
- ఆదివారం 45 వేల వాహనాలు హైదరాబాద్ వైపు

## ఢిల్లీ..ఎవరి ఖిల్లా?

- అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య ముక్కోణపు పోటీ
- గత అసెంబ్లీ ఎన్నికలకు, ఇటీవలి లోక్‌సభ ఎన్నికలకు పార్టీల ఓట్ల శాతాల్లో భారీతేడా
- మెరుగుపడ్డ బీజేపీ, కాంగ్రెస్.. ప్రజలపై ఆమ్ ఆద్మీ పార్టీ వరాల జల్లు
- నేటితో ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ గడువు.. ఫిబ్రవరి 5న పోలింగ్






## కొత్తగా 40 లక్షల రేషన్ కార్డులు ఇస్తాం

హుజూర్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 40 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేయనుందని, దీంతో నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. పాత కార్డులను రద్దు చేసే ప్రసక్తే లేదని, అవసరమైతే కుటుంబ సభ్యుల పేర్లు చేరుస్తామని చెప్పారు. ఈ నెల 26న ప్రారంభించే కొత్త కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లోని హౌసింగ్ మోడల్ కాలనీ పనులను ఆయన పరిశీలించారు. పాలకవీడు మండలం జాన్‌పహాడ్ దర్గా వద్ద ఎత్తిపోతల పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో రేషన్ కార్డుకు అర్హత ఉండి రాని చివరి వ్యక్తి నుంచి కూడా దరఖాస్తు స్వీకరించి, కార్డు అందించేలా సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులందరం నిరంతరం పనిచేస్తున్నామన్నారు. రేషన్ కార్డులు లేనివారు, దరఖాస్తు చేయనివారు, అర్హత ఉన్న ప్రతిఒక్కరూ గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దేశ చరిత్రలో నిలిచిపోయేలా రేషన్ కార్డులు మంజూరు చేయబోతున్నామని, ఈ నెల 26న ఆరంభం మాత్రమేనని, అంతం కాదన్నారు. రేషన్ కార్డులు తొలగిస్తారంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చింది కేవలం 40 వేల కార్డులు మాత్రమేనన్నారు. కొత్త రేషన్ కార్డులు మంజూరు తర్వాత.. ప్రతి ఒక్కరికీ ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం ఇస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యం ఇస్తే నాణ్యత లేక ప్రజలు తినలేక కోళ్ల దాణాకు, ఇతర అవసరాలకు వినియోగించారని, కొందరు బ్లాక్ మార్కెట్‌కు తరలించారన్నారు. జాన్‌పహాడ్ ఎత్తిపోతల పథకాన్ని జవహర్ జాన్‌పహాడ్ ఎత్తిపోతల పథకంగా పేరు మారుస్తున్నామని తెలిపారు.

## రూ.450 కోట్లతో హైదరాబాద్‌లో నిర్మాణానికి అంగీకారం

(మొదటి పేజీ తరువాయి)

సింగపూర్ కేంద్రంగా ఉన్న ఈ కంపెనీ.. ప్రపంచస్థాయి రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటిగా ఉంది. కాగా, క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి స్వాగతించడంతోపాటు ఈ కంపెనీ చేపట్టే కొత్త ఐటీ పార్కు నిర్మాణం హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. కంపెనీ ప్రతినిధి గౌరీశంకర్ నాగభూషణం మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ అన్ని రంగాల్లో సుస్థిరంగా వృద్ధి చెందుతోందని, తమ సంస్థ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించడం సంతోషంగా ఉందని తెలిపారు. క్యాపిటల్ ల్యాండ్ సంస్థ ఇప్పటికే హైదరాబాద్‌లో అంతర్జాతీయ టెక్‌పార్కు (ఐటీపీహెచ్), అవాన్స్ హైదరాబాద్, సైబర్ పెరల్ పార్కులను చేపట్టింది. గతంలో ఈ సంస్థ ప్రకటించిన 25 మెగావాట్ల ఐటీ లోడ్ డేటా సెంటర్ ఈ ఏడాది మధ్యలో అందుబాటులోకి రానుంది. ఐటీపీహెచ్ రెండో దశ ఈ ఏడాదిలో ప్రారంభమై 2028 నాటికి పూర్తికానుందని సీఎం కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. సింగపూర్ పర్యటనలో భాగంగా మూడోరోజు సీఎం రేవంత్‌రెడ్డి బృందం.. అక్కడి ప్రధాన వ్యాపార సంస్థల అధినేతలు, సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ (ఎస్‌బీఎఫ్) ప్రతినిధులతో ముఖాముఖి సంభాషణలు, చర్చలు జరిపింది. ఇండియన్ ఓసియన్ గ్రూప్ ఫౌండర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో) ప్రదీప్తో బిశ్వాస్, డీబీఎస్ కంట్రీ హెడ్ లిమ్‌హిమ్ చౌన్, డీబీఎస్ గ్రూప్ హెడ్ అమిత్‌శర్మ, బ్లాక్‌స్టోన్ సింగపూర్ సీనియర్ ఎండీ, చైర్మన్ గౌతమ్ బెనర్జీ, బ్లాక్‌స్టోన్ రియల్ ఎస్టేట్ సీనియర్ ఎండీ పెంగ్‌వీ టాన్, మెయిన్ హార్ట్ గ్రూప్ సీఈవో ఒమర్ షాజాద్‌తో రేవంత్‌రెడ్డి బృందం చర్చలు జరిపింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వ విధానాలను సీఎం రేవంత్ వారికి వివరించారని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. దీంతో.. రాష్ట్రానికి పెట్టుబడులు, కంపెనీలను తీసుకురావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతోపాటు అధికారులతో కూడిన 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం చేపట్టిన మూడు రోజుల పర్యటన విజయవంతంగా ముగిసింది. ఆదివారం రాత్రి ఈ బృందం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కు బయలుదేరింది. దావోస్ వేదికగా మంగళవారం నుంచి నాలుగు రోజులపాటు జరిగే 'ప్రపంచ ఆర్థిక ఫోరం' వార్షిక సదస్సులో ఈ బృందం పాల్గొననుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంపెనీలు ఈ సదస్సుకు హాజరు కానున్న నేపథ్యంలో.. ఆ వేదికపై తెలంగాణలో కంపెనీల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించి, హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా పరిచయం చేయనున్నారు.

## మరోసారి ఏసీబీ పిలుపులు?

(మొదటి పేజీ తరువాయి)

చేసేందుకు సిద్ధమవుతున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో కేటీఆర్‌కు రెండురోజుల్లోనే మరోమారు నోటీసులు జారీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే ఈనెల 9న కేటీఆర్‌ను ఏడు గంటలపాటు విచారించిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం.. కార్ రేసు నిర్వహణలో స్పాన్సర్‌గా వ్యవహరించిన ఏస్ నెక్స్ట్‌జెన్, దాని అనుబంధ సంస్థ గ్రీన్‌కో ఎండీ చలమలశెట్టి అనిల్‌కుమార్‌ను విచారించిన అధికారులు కీలక వివరాలు రాబట్టినట్టు తెలిసింది. రేస్ నిర్వహణ, అందుకు సంబంధించి జరిగిన ఆర్థిక లావాదేవీలు, రేస్ నుంచి సంస్థ తప్పుకోవడం..అందుకు దారి తీసిన పరిస్థితులు ఇలా పలు కోణాల్లో ఆయన్ను అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. ఈసారి మరింత లోతుగా..: చలమలశెట్టి ఇచ్చిన కీలక సమాచారం, గతంలో సేకరించిన పత్రాల ఆధారంగా మరోమారు కేటీఆర్‌ను లోతుగా ప్రశ్నించాలని ఏసీబీ భావిస్తున్నట్టు సమాచారం. అప్పటి మంత్రి ఆదేశాల మేరకు తాము కేవలం విధులు నిర్వర్తించామని అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలు తమ స్టేట్‌మెంట్లలో పేర్కొన్నారు. ఇక కేటీఆర్..మంత్రిగా తానే ఆదేశాలు జారీ చేశానని, రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యానే తాను ఆదేశించానని, నిధుల చెల్లింపులలో నిబంధనలు పాటించడం అన్నది అధికారులకు సంబంధించిన అంశమని పలుమార్లు స్పష్టం చేశారు. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, మరోమారు కేటీఆర్, అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలను విచారించాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.

# ఢిల్లీ..ఎవరి ఖిల్లా?

న్యూఢిల్లీ, :మురికివాడల్లోని జనం, ఆటో, క్యాబ్ డ్రైవర్లు, కార్మికులు ఆప్ వైపు! మధ్యతరగతి, ఉన్నతవర్గాల ప్రజలు కమలం పార్టీ వైపు! మైనారిటీలేమో కాంగ్రెస్‌వైపు, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ వర్గాల్లో ఎవరు ఏవైపు ఉన్నారు? అనే ప్రశ్నకు ఈ విశ్లేషణలే వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఆప్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు తప్పదనిపిస్తోంది! నామినేషన్ల ఉపసంహరణకు సోమవారంతో గడువు ముగియనుండటంతో ప్రధాన పార్టీలన్నీ ప్రచారాన్ని ఉధృతం చేయనున్నాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుంది. అదేనెల 8న ఓట్ల లెక్కింపు జరగనుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 53.57 శాతం ఓట్లతో ఆమ్ ఆద్మీ పార్టీ 62 స్థానాలు గెలుచుకుంటే, 38.51శాతం ఓట్లతో బీజేపీ 8 స్థానాలకే పరిమితమైంది. 4.26 శాతం ఓట్లతో కాంగ్రెస్ ఒక్క సీటూ గెలుచుకోలేకపోయింది. ఆర్నెల్ల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 54.35శాతం, కాంగ్రెస్ 18.91శాతం సాధించి ఓటు బ్యాంకును మెరుగుపరుచుకున్నాయి. ఆప్ మాత్రం 24.17 శాతం ఓట్లకుపడిపోయింది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో జననాడి ఎలా ఉండబోతోందన్నది ఆసక్తికంగా మారింది. ఈ మూడు పార్టీలకు న్యూఢిల్లీ నియోజకవర్గం అత్యంతకీలకంగా మారింది. ఇక్కడ ఆప్ అధినేత కేజ్రీవాల్, బీజేపీ నుంచి మాజీ ఎంపీ, మాజీ సీఎం సాహెబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేశ్ వర్మ, కాంగ్రెస్ నుంచి మాజీ ఎంపీ, మాజీ సీఎం షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో బీజేపీ ఇక్కడ పోటీ చేయలేదు. ఈసారి ఆ పార్టీ పర్వేశ్‌ను నిలబెట్టడం, 2013లో షీలా దీక్షిత్‌ను ఓడించి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్‌ను ఢీకొనేందుకు ఆమె కుమారుడు సందీపను కాంగ్రెస్ బరిలోకి దింపడంతో పోటీ ఆసక్తికరంగా మారింది. ఆప్ నుంచి కేజ్రీవాల్ ఒక్కరే ప్రచారం చేస్తుండగా బీజేపీ, కాంగ్రెస్ నుంచి పలువురు జాతీయ స్థాయి నేతలు ప్రచారం చేస్తున్నారు. బీజేపీ తరపున ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి సహ పలు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించకముందే నరేంద్రమోదీ జనవరి 3న రాంలీలా మైదానంలో పార్టీ ప్రచారాన్ని ప్రారంభించి భారీ ఎత్తున ప్రాజెక్టులు ప్రకటించారు. కాంగ్రెస్ తరపున లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఆయన సోదరి ప్రియాంకా గాంధీ, పార్టీ అధ్యక్షుడు ఖర్గే, సచిన్ పైలట్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ఇటీవల సీలంపూర్‌లో రాహుల్ జరిపిన ర్యాలీకి పెద్ద ఎత్తున ప్రజాస్పందన లభించింది. సోమవారం న్యూఢిల్లీ నియోజకవర్గంలో సందీప్ దీక్షిత్ మద్దతుగా పాదయాత్ర చేస్తున్న రాహుల్ ఇతర నియోజకవర్గాల్లో కూడా పాదయాత్రలు చేసేందుకు సమాయత్తమవుతున్నారు. షీలాదీక్షిత్ హయాంలో ఢిల్లీలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రధానంగా ప్రచారానికి ఉపయోగించుకుంటోంది. ఢిల్లీలో బీజేపీ కంటే ఆప్ పార్టీయే తమకు ప్రధాన ప్రత్యర్థిగా కాంగ్రెస్ భావిస్తోంది. దీంతో.. జాతీయ స్థాయిలో బీజేపీని తీవ్రంగా విమర్శించే రాహుల్, ఇతర కాంగ్రెస్ నేతలు ఈసారి కేజ్రీవాల్‌నే లక్ష్యంగా చేసుకున్నారు. తమకు గతంలో మద్దతుగా నిలిచిన మురికివాడల ప్రజలు, దళితులు, మైనారిటీలు ఆప్‌వైపు తరలడంతో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజ్రీవాల్‌పైనే ప్రధానంగా విమర్శలు చేస్తున్నారు. ఈసారి ముస్లిలు పూర్తిగా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపే అవకాశాలున్నాయి. ఇక దాదాపు అన్ని నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున స్వతంత్ర అభ్యర్థులు, చిన్నా చితక పార్టీల నేతలు పోటీకి దిగడంతో ఆ చీలే ఓట్లు ఎక్కడ దెబ్బ కొడతాయోనని 3 పార్టీలూ ఆందోళన చెందుతున్నాయి. మొత్తం 70 నియోజకవర్గాల్లో 980 మంది అభ్యర్థులు 1521 నామినేషన్లు దాఖలు చేయగా 1040 నామినేషన్లను ఎన్నికల సంఘం ఆమోదించింది.

### ఉచిత వరాల మధ్య ఓటర్లు ఎటువైపు?

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీలు పెద్ద ఎత్తున ఉచిత వరాలపై హామీలు గుప్పిస్తుండటంతో ప్రజలు ఏ పార్టీవైపు ఆకర్షితులవుతారన్న విషయం అంచనా వేయడం కష్టంగా మారింది. ఢిల్లీ ఎన్నికల ఘట్టం ప్రారంభమైన కొద్దిరోజులకే 8వ పే కమిషన్‌ను నియమిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకోవడం వల్ల ఢిల్లీలో అత్యధికంగా ఉన్న ప్రభుత్వోద్యోగులు తమకు అనుకూలంగా మారతారని బీజేపీ ఆశాభావంతో ఉంది. మహిళలకు నెలకు రూ. 2,500 చొప్పన చెల్లిస్తామని, గర్భిణులకు రూ. 21వేలతో పాటు ఆరు న్యూట్రిషన్ కిట్లను అందిస్తామని, రూ. 500కే పేదలకు ఎల్పీజీ సిలిండర్లు సరఫరా చేస్తామని బీజేపీ ప్రకటించింది. ఆప్ కూడా మహిళలకు నెలకు రూ. 2,500 చెల్లిస్తామని, వృద్ధులకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఉచితంగా చికిత్స అందిస్తామని, ఉచిత విద్యుత్తు, నీటి సరఫరా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం,ఆడపిల్ల వివాహానికి రూ.లక్ష చెల్లిస్తామని ప్రకటించింది. తాజాగా అద్దె ఇళ్లలో నివసించేవారందరికీ ఉచిత విద్యుత్తు, నీటి సరఫరా కల్పిస్తామనీ కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ కూడా రూ. 500కు గ్యాస్ సిలిండ ర్, ఉచిత రేషన్ కిట్, 300 యూనిట్ల ఉచిత విద్యుత్తు హామీలను గుప్పించింది.

# దావోస్ పర్యటనకు చంద్రబాబు



అమరావతి, రాష్ట్రానికి పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం దావోస్ పర్యటనకు బయలుదేరింది. సోమవారం నుంచి శుక్రవారం వరకూ సాగే ఈ పర్యటనలో భాగంగా సీఎం బృందం ఆదివారం ముందుగా ఢిల్లీకి వెళ్లింది. అక్కడినుంచి అర్ధరాత్రి 1.30 గంటలకు జ్యూరిచ్ చేరుకుంటుంది. అక్కడ భారత రాయబారితో పాటు పదిమంది దిగ్గజ పారిశ్రామిక సంస్థల యాజమాన్యాలతో సమావేశమవుతారు. అలాగే 'మీట్ అండ్ గ్రీట్ ' కార్యక్రమంలో భాగంగా తెలుగు సంతతికి చెందిన పారిశ్రామికవేత్తలను కలుస్తారు. అనంతరం దావోస్ కు వెళ్తారు. రాత్రి పారిశ్రామికవేత్తలతో, ఆర్సెలర్స్‌మిట్టల్ సంస్థ యజమాని లక్ష్మీ మిట్టల్‌తో డిన్నర్‌లో పాల్గొంటారు. రెండోరోజు దావోస్ లో గ్రీన్ హైడ్రోజన్‌పై జరిగే ప్రత్యేక సెషన్‌లో చంద్రబాబు పాల్గొంటారు. కోకాకోలా, ఎల్‌జీ సహా ఇతర దిగ్గజ పారిశ్రామికవేత్తలతో చంద్రబాబు బృందంతో వరుస సమావేశాల్లో పాల్గొంటారు. యూఏఈ ఆర్థికమంత్రి అబ్దుల్లా బిన్‌తో భేటీ అవుతారు. 'ఎనర్జీ ట్రాన్సిషన్', 'ది బ్లూ ఎకానమీ' అంశాలపై జరిగే సెషన్లలో సీఎం ప్రధానోపన్యాసం చేస్తారు. జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థలకు ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇస్తారు. దావోస్ సదస్సులో భాగంగా మూడోరోజు పలువురు వ్యాపారవేత్తలు, వాణిజ్య సంస్థల యాజమాన్యాలు, ప్రతినిధులతో సమావేశమవుతారు. నాలుగో రోజు జ్యూరిచ్ చేరుకుని అక్కడినుంచి భారత్‌కు తిరుగు ప్రయాణమవుతారు. చంద్రబాబు వెంట మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, ఉన్నతాధికారులు ఉన్నారు. 'బ్రాండ్ ఏపీ' నినాదంతో రాష్ట్రంలో ప్రత్యేకంగా అమలు చేస్తున్న పారిశ్రామిక ప్రోత్సాహక విధానాలను దావోస్ సదస్సులో చంద్రబాబు బృందం పెట్టుబడిదారులకు వివరించనుంది. '2014 నుంచి 2019 వరకూ జాతీయ స్థాయిలో మిగిలిన రాష్ట్రాలతో పోటీ పడుతూ 'ఈజ్ ఆఫ్ డూయింగ్' అమలులో టాప్‌లో నిలిచిన ఏపీ.. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ విధానానికి మరింత పదును పెట్టి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' పాలసీని అమలు చేస్తోంది. గతంలో పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి ఆహ్వానించి, వారితో సంప్రదింపులు జరుపుతూ 21 రోజుల్లోనే పెట్టుబడులు పెట్టేందుకు అనువైన సహకారాన్ని ప్రభుత్వం తరపున అందించేవారు. అయితే ఇప్పుడు పారిశ్రామికవేత్తల వద్దకే మం త్రులు వెళ్లి రాష్ట్రంలోని పెట్టుబడుల సానుకూల ధోరణులను వివరిస్తున్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టాలని స్వాగతిస్తున్నారు.

## ఊళ్ల నుంచి హైదరాబాద్ బాట

చౌటుప్పల్ :సంక్రాంతి సందర్భంగా ఏపీ వైపు వెళ్లిన వారు తిరిగి హైదరాబాద్ బాట పట్టారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని 65వ నంబరు జాతీయ రహదారిపై ఆదివారం వాహనాల రద్దీ పెరిగింది. నల్లగొండ జిల్లా కొర్లపహాడ్, యాదాద్రి భువనగిరి జిల్లా పంతంగి టోల్ ప్లాజా మీదుగా ఆదివారం 45 వేల వాహనాలు హైదరాబాద్ వైపు వెళ్లాయి. పంతంగి టోల్‌గేట్ వద్ద 16 గేట్లకు గాను 12గేట్ల నుంచి హైదరాబాద్ వైపు, నాలుగు గేట్ల నుంచి విజయవాడ వైపు వాహనాలను అనుమతించారు.

కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్‌గేట్‌లో 12 గేట్లకు గాను హైదరాబాద్ వైపు ఆరు గేట్ల నుంచి వాహనాలను అనుమతించారు. చౌటుప్పల్ పట్టణంలోని జాతీయ రహదారిపై వాహనాల రద్దీ నేపథ్యంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా 200మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తించారు.



# డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిందే

హైదరాబాద్/:రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ గాడిన పడాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతోందని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తేనే ఉద్యమకారులు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్రంలో ప్రధాని మోదీ ప్రభుత్వం పదేళ్లుగా నీతి, నిజాయితీ, జవాబుదారీతనంతో పనిచేస్తోందని వివరించారు. మోదీ దేశ ఆర్థిక వ్యవస్థను మోదీ గాడిలో పెట్టారని.. తెలంగాణలో కూడా ఆర్థిక వ్యవస్థ గాడిన పడాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీఆర్ఎస దోపిడీ నుంచి తెలంగాణను రక్షించుకునేందుకు బీజేపీకి మద్దతివ్వాలని కిషన్‌రెడ్డి కోరారు. ఖైరతాబాద్, హిమాయత్‌నగర్‌కు చెందిన వివిధ పార్టీల నేతలు ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస అనవసర విషయాలపై పరస్పర ఆరోపణలు చేసుకుంటూ ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో జరుగుతున్న దోపిడీ, అవినీతి, అక్రమాలకు ఆ రెండు పార్టీలే కారణమని అన్నారు. నాడు కేసీఆర్ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టితే.. నేడు రేవంత్ కూడా అదే పని చేస్తున్నారని మండిపడ్డారు. అవినీతి, కుంభకోణాల్లో ఇరుక్కుపోయిన బీఆర్ఎస్.. తన అస్తిత్వాన్ని నిలుపుకునేందుకు, కేసుల నుంచి బయటపడేందుకే పరిమితమైందని అన్నారు. ఆరు గ్యారెంటీలను ప్రకటించిన రాహుల్‌గాంధీ.. వాటిని అమలు చేసిన తర్వాతే తెలంగాణలో అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంపై రాహుల్ గాంధీ విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ నెల 26 నుంచి వచ్చే ఏడాది జనవరి 26 వరకు భారత రాజ్యాంగ గౌరవ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని కిషన్‌రెడ్డి తెలిపారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ఎలా దుర్వినియోగం చేసిందో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తామని చెప్పారు.

# ఏపీకి పూర్వవైభవం తెస్తాం

(మొదటి పేజీ తరువాయి)

రాజధాని పూర్తిగా విధ్వంసం.. కొట్టుకుపోయిన పోలవరం డయా ఫ్రమ్ వాల్.. ఇలాంటి ఘోరమైన పరిస్థితులు ఉండేవని గుర్తు చేశారు. అమరావతికి 15 వేల కోట్ల సాయం కేంద్రం నుంచి అందడంతో రాజధాని పనులు వేగవంతమయ్యాయని, పోలవరం డయా ఫ్రమ్ వాల్ పనులు తాజాగా మొదలయ్యాయని, ఈ రెండింటినీ పూర్తి చేసి తీరుతామన్నారు. ఆదివారం విజయవాడ సమీపంలోని కొండపావులూరు వద్ద జరిగిన ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక వేడుకల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ... దేశంలో ఏ మూల సమస్య ఉన్నా పరిష్కారానికి పట్టుదలతో కష్టపడే అమిత్ షా శాంతిభద్రతల పరిరక్షణలో వినూత్నంగా ఆలోచిస్తుంటారని అన్నారు. సమస్యలపై లోతుగా అధ్యయనం చేసే అమిత్ షా నేతృత్వంలో దేశ నలుమూలలా శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని కొనియాడారు. ఆయన పనితీరు చూసి అప్పుడప్పుడు తాను అసూయ పడుతుంటానని నవ్వుతూ వ్యాఖ్యానించారు. సర్వనాశనమైన ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో వినూత్నంగా ఆలోచించాలంటూ అమిత్ షా చేసిన సూచన తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. విశాఖ ఉక్కుకు రూ.11,440 కోట్ల సాయంతో కేంద్రం ప్రాణం పోసిందని, ఆంధ్రుల చిరకాల వాంఛ రైల్వే జోన్‌కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారన్నారు. అలాగే గోదావరి–బనకచెర్ల ప్రాజెక్టుకు కేంద్రం సహకరించాలని చంద్రబాబు కోరారు.

## రాష్ట్రాన్ని ఎన్డీయే కూటమి కాపాడుతోంది

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నానన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులతో మన తీర ప్రాంతవాసులకు భరోసా దక్కినట్లేనన్నారు. విశాఖ ఎల్జీ పాలిమర్స్‌లో దుర్ఘటన, అచ్యుతాపురం సెజ్‌లో అమ్మోనియా లీకేజీ ప్రమాదం, విజయవాడను ముంచెత్తిన వరదల్లో ఎన్డీఆర్ఎఫ్ కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. మనుషులతో పాటు మూగజీవాలను సైతం కాపాడిన ఎన్డీఆర్ఎఫ్ రెండు దశాబ్దాల్లో 18 వేల రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించడం అభినందనీయమన్నారు. విజయవాడ వరదల్లో సేవలందించిన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందికి పవన్ కల్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఇక్కడ స్థలం కేటాయిస్తే, నరేంద్ర మోదీ నిధులిచ్చి భవనాల నిర్మాణంతో అభివృద్ధి చూపించారన్నారు.




# ప్యారడైజ్ నుంచి మెట్రో లేనట్లే

**నార్త్ సిటీ మెట్రో నిర్మాణంలో కీలక మలుపు**

**జేబీఎస్ నుంచి మొదలై మేడ్చల్, శామీర్‌పేట వరకు రెండుగా చీలనున్న మెట్రో**

**భవిష్యత్‌లో అతిపెద్ద జంక్షన్‌గా మారనున్న జేబీఎస్**

**ప్యారడైజ్-మేడ్చల్ రూట్‌కు అడ్డంకిగా ఎయిర్‌పోర్టు**

నార్త్ సిటీలో కీలకమైన ప్యారడైజ్-మేడ్చల్ మార్గంలో మార్పులపై మెట్రో దృష్టి పెట్టింది. బేగంపేట ఎయిర్‌పోర్టు మీదుగా మెట్రో లైన్ తీసుకెళ్లడంలో ఎదురవుతున్న ఇంజినీరింగ్ సాంకేతిక ఇబ్బందులు దృష్ట్యా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. దీంతో ఇన్నాళ్లు ప్యారడైజ్ నుంచి మెట్రో ప్రారంభమవుతుందని భావించినా అలైన్‌మెంట్ మార్పులతో ఆ కల కనుమరుగు కానున్నది. అయితే జేబీఎస్ ప్రధాన వై జంక్షన్‌గా మారనుండగా జేబీఎస్ వద్ద రెండుగా చీలి ఒకటి మేడ్చల్ వైపు, మరోకటి శామీర్‌పేట వైపు పయనించనున్నది. ఈ మార్గంలో ఇరుకైన రోడ్లు, బేగంపేట ఎయిర్‌పోర్టు మెట్రో మార్గానికి ప్రధాన ఆటంకాలుగా మారుతుండగా సాధ్యాసాధ్యాలపై మెట్రో అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఆదివారం ఈ మార్గంలో హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, ఇంజినీరింగ్ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ప్యారడైజ్ నుంచి మేడ్చల్ మార్గంలో మెట్రో నిర్మాణం సాధ్యం కాదని, అందుకే నేరుగా జేబీఎస్ కేంద్రంగా మెట్రోను నిర్మించడమే ఈ సమస్యకు పరిష్కారం అవుతుందని తేల్చింది. స్వల్ప మార్పులతో నార్త్ సిటీ మెట్రో మార్గానికి రూపొందించేందుకు హైదరాబాద్ మెట్రో సంస్థ సన్నాహాలు చేస్తోంది. ప్యారడైజ్-మేడ్చల్(23కి.మీ), జేబీఎస్-శామీర్‌పేట(22కి.మీ) మార్గంలో మెట్రో అలైన్‌మెంట్ ప్రతిపాదించారు. అయితే ప్యారడైజ్ నుంచి మేడ్చల్ వెళ్లే మార్గంలో బేగంపేట ఎయిర్‌పోర్టు ప్రధాన అడ్డంకిగా మారింది. దీంతో ప్యారడైజ్ వద్ద మెట్రో స్టేషన్ కంటే%ొ% జేబీఎస్ వద్ద మెట్రో జంక్షన్ ఏర్పాటు చేస్తే సరిపోతుందని మెట్రో ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషణలో భాగంగా ప్యారడైజ్ నుంచి తొలగించే అవకాశం ఉంది. వాస్తవానికి ప్యారడైజ్ నుంచి మొదలై, బేగంపేట ఎయిర్‌పోర్టు మీదుగా బోయిన్‌పల్లి వరకు రోడ్డు వంకలు తిరిగి ఉండటం, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆంక్షల నేపథ్యంతో ఈ మార్గంలోనే మెట్రో నిర్మాణం సాధ్యం కాదని భావిస్తున్నారు. ఇప్పటికే ఈ మార్గంలో హెచ్ఎండీఏ ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టును బేగంపేట ఎయిర్‌పోర్టు ఇబ్బందులతో అండర్ గ్రౌండ్ టన్నెల్ ప్రాజెక్టుగా చేపడుతున్నారు. ఇలాంటి సందర్భంలో ఎయిర్‌పోర్టు మీదుగా మెట్రో అసాధ్యమని భావించారు. ఈ క్రమంలో అండర్ గ్రౌండ్ నుంచి ఎలివేటెడ్ ప్రాజెక్టుగా చేపట్టడం అత్యంత క్లిష్టమని భావించిన మెట్రో సంస్థ%ొ% అందుకు జేబీఎస్ నుంచి మెట్రో ప్రారంభించడంపై అధ్యయనం చేస్తున్నది.

మారనున్న అలైన్‌మెంట్

జేబీఎస్ నుంచి ప్రారంభించి సికింద్రాబాద్ క్లబ్ రోడ్డు, స్టాఫ్ రోడ్డు, మడ్‌ఫోర్ట్ రోడ్డు, టీవోలీ జంక్షన్ రోడ్డు, డైమండ్ పాయింట్ జంక్షన్, సెంటర్ పాయింట్ జంక్షన్, హస్మత్‌పేట్ జంక్షన్ బోయిన్‌పల్లి రోడ్డు, తాడ్‌బండ్ హనుమాన్ టెంపుల్ రోడ్డు, ఎయిర్‌పోర్టు ఆఫీస్ జంక్షన్, బోయిన్‌పల్లి చెక్‌పోస్టు, మీదుగా సుచిత్ర మార్గంలో ఉండే జాతీయ రహదారి జంక్షన్ వద్ద అలైన్‌మెంట్‌ను అనుసంధానం చేయాలని భావిస్తున్నారు. ఇప్పటికే విస్తరించిన జాతీయ రహదారికి అడ్డం లేకుండా ఎన్‌హెచ్ సర్వీస్ లేన్‌పై మెట్రో స్తంభాలు, వయడక్టును నిర్మించడం ఉత్తమమని చెబుతున్నారు. ఇలా మార్చడం వల్ల బేగంపేట ఎయిర్‌పోర్టుకు దూరంగా మెట్రోకు ఎలాంటి



అడ్డంకులు లేకుండా మేడ్చల్ వరకు తీసుకెళ్లే మార్గాలను అన్వేషిస్తున్నారు.

ప్రస్తుతం జేబీఎస్ ఇన్ గేట్ వద్ద మెట్రో లైన్ నిలిచిపోయింది. ఇక్కడి నుంచి డబుల్ డెక్కర్ నిర్మాణం చేపట్టి%ొ% నేరుగా సికింద్రాబాద్ క్లబ్ రోడ్డు మీదుగా నేరుగా శామీర్‌పేట మెట్రో లైన్‌ను, హెచ్ఎండీఏ నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్‌తో అనుసంధానం చేయనున్నారు. అయితే నార్త్ సిటీ మెట్రో నిర్మాణంలో%ొ% భవిష్యత్‌లో జేబీఎస్ మెట్రో వై జంక్షన్ కీలకం కానున్నది. ఒక చీలిక మేడ్చల్ వైపు, మరో చీలిక శామీర్‌పేట వరకు పయనించనున్నది. దీనికి కనీసం 30 ఎకరాల భూమిని సమీకరించనున్నారు. జేబీఎస్ వద్ద రక్షణ, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భూ సమీకరణ సులభతరం కానున్నది.

# దరఖాస్తులకు మరో చాన్స్

- కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం స్వీకరణ
- రేపట్నుంచి జరిగే గ్రామసభల్లోనూ దరఖాస్తులు తీసుకోవాలి
- ఆత్మీయ భరోసా సొమ్ము మహిళల బ్యాంకు ఖాతాల్లో జమ
- కలెక్టర్లకు సీఎస్ ఉత్తర్వులు

హైదరాబాద్: కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈనెల 21 నుంచి 24 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే గ్రామసభల్లోనూ ఈ మేరకు దరఖాస్తులు స్వీకరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలతో ఆదివారం ఓ సర్క్యులర్‌ను పంపారు.ాని ప్రకారం గ్రామ సభల్లో కొత్త రేషన్‌కార్డులు, ఇప్పటికే ఉన్న కార్డుల్లో పేర్ల చేర్పు కోసం దరఖాస్తులు స్వీకరించాల్సి ఉంటుంది. అదే విధంగా ఒక కుటుంబం నుంచి వేరు పడుతున్న కుటుంబాలకు కొత్త కార్డులిచ్చేందుకు కూడా దరఖాస్తులు తీసుకోవాలి. కుటుంబ పెద్దతో పాటు ఇతర కుటుంబ సభ్యు ల వివరాలు, వారి ఆధార్ కార్డులు, కులం, మొబైల్ నంబర్, చిరునామా తదితర వివరాలును సేకరించాలి. అదేవిధంగా ప్రజాపాలన సేవా కేంద్రాలు, మీసేవ కేంద్రాల నుంచి వచ్చే దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఇక ఇప్పటికే వచ్చిన 1.36 కోట్ల మందికి సంబంధించిన 41.25 లక్షల కుటుంబాల దరఖాస్తుల పరిశీలనను పూర్తి చేయాలి. కులగణనలో భాగంగా కార్డు లేదని సమాచారం ఇచ్చిన వారి వివరాలను కూడా పరిశీలించాలి. వీటికి తోడు గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించిన తర్వాతే లబ్ధిదారుల జాబితాను ఖరారు చేయాల్సి ఉంటుందని సర్క్యులర్‌లో స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు కూడా గ్రామసభల్లో దరఖాస్తులు వస్తే తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్రంలో పక్కా ఇళ్లు లేని వారి వివరాలను కలెక్టర్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల లాగిన్‌లో అందుబాటులో ఉంచామని, వాటి పరిశీలన వెంటనే పూర్తి చేయాలని సర్క్యులర్‌లో సూచించారు. రేషన్‌కార్డుల తరహాలోనే దరఖాస్తుదారుల అన్ని వివరాలను గ్రామ సభల్లో నమోదు చేసుకోవాలని, ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా వచ్చే దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు.



# ప్రజల పక్షాన నిల్చిన యోధుడు సాయన్న

**మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి**

**జిల్లెలగూడ చందన చెరువు కట్టపై పండుగ సాయన్న విగ్రహావిష్కరణ**

బడంగ్‌పేట, జనవరి 19: రజాకార్లు చేస్తు న్న దుర్మార్గాలను ఎదిరించి ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసిన గొప్ప యోధుడు పండుగ సాయన్న అని మాజీ మంత్రి పి.సబి తా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ చందన చెరువు కట్టపై మీర్‌పేట ముదిరాజ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పం డుగ సాయన్న విగ్రహాన్ని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్, నీలం మధు ముదిరాజ్‌లతో కలి సి మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, రజాకార్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసి ప్రజలకు అండగా నిల్చారన్నారు.అన్యాయం ఎక్కడ జరిగితే అక్కడ సాయన్న ప్రత్యక్షం అయ్యేవారన్నారు. పేదల కడుపు నింపిన వీరయోధుడు పండుగ సాయన్న అని ఆమె కొనియాడారు. సొంతంగా సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని రజాకార్లపై తిరుగుబాటు చేశారన్నారు. అలాంటి మహనీయుని విగ్రహం తన నియోజకవర్గం లో ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. పండుగ సాయన్నను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎలాంటి స్వా ర్థం లేకుండా ప్రజల కోసం త్యాగాలు చేసిన వారి చరిత్రలను తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు.ముదిరాజులను బీసీ డీ నుంచి బీసీ బీలోకి మార్చే విధంగా చొరవ తీసుకోవాలని సంఘం నాయకులు ఎమ్మెల్యేకు విన్నవించారు. కార్యక్రమంలో మీర్‌పేట మేయర్ దుర్గా దీప్‌లాల్, బడంగ్‌పేట మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, కమిషనర్ ఆర్.జ్ఞానేశ్వర్, నాయకులు అందెల శ్రీరాములు యాదవ్, ఏ.శంకర్ రెడ్డి, అర్కల కామేశ్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిద్దాల లావణ్య బీరప్ప, దండు గణేశ్ ముదిరాజ్, రాఘవేందర్ ముదిరాజ్, శివశంకర్ ముదిరాజ్, దయానంద్ ముదిరాజ్, కార్పొరేటర్లు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

జిల్లెలగూడ చందన చెరువు కట్టపై వేముల విజయ లక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆక్యుపంచర్, న్యాచురోపతి శిబిరాన్ని మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఆక్యుపంచర్ వైద్యం చాలా మెరుగైనదని ఆమె తెలిపారు. గతంలో తాను కూడా ఆక్యుపంచర్ వైద్యం చేయించుకున్నట్లు ఆమె తెలియజేశారు.

# శాంతి భద్రతలను కాపాడుకుందాం

- సిటీ కమిషనరేట్‌లో 573 ఏఆర్ కానిస్టేబుళ్లు
- వివిధ విభాగాలకు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు
- ఇది కేవలం అటాచ్‌మెంట్ మాత్రమే ..
- నగర కమిషనర్ సీవీ ఆనంద్



నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో పనిచేస్తున్న 573 మంది ఏఆర్ కానిస్టేబుళ్లను శాంతి భద్రతల విభాగంతో పాటు ఇతర విభాగాలకు అటాచ్ చేస్తూ నగర సీపీ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. లా అండ్ ఆర్డర్‌కు 284, ట్రాఫిక్ 225, మిగతా వాళ్లను ఎస్‌బీ, టాస్క్‌ఫోర్స్, హెచ్‌న్యూ, సైబర్‌క్రైమ్ విభాగాలకు అటాచ్ చేశారు. ఇందులో 223 మంది మహిళలు, 350 మంది పురుషులు ఉన్నారు. ఈ మేరకు ఆదివారం కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏఆర్ కానిస్టేబుళ్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీ వీసీ ఆనంద్ మాట్లాడుతూ శాంతి భద్రతల విభాగంతో పాటు ఇతర విభాగాలను మరింత మెరుగు పరచడంలో భాగంగా సివిల్ కానిస్టేబుళ్లకు అదనంగా ఏఆర్ కానిస్టేబుళ్లను ఆయా విభాగాలకు అటాచ్ చేస్తున్నట్లు తెలిపారు.

**నగరంలో ప్రశాంతత ఉన్నప్పుడే..**

ఇక నుంచి సివిల్ పోలీసులతో కలిసి ఏఆర్ పోలీసులు పనిచేయాలని సీపీ సూచించారు. చాలా సహనంతో, వివిధ వర్గాల ప్రజల మధ్య పనిచేయాల్సి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ రాజధాని కావడంతో శాంతి భద్రతలను కాపాడుకోవడం మనందరి ముఖ్య కర్తవ్యమన్నారు. ఇది కేవలం అటాచ్‌మెంట్ మాత్రమేనని, వారికి సీనియార్టీ లేదా విభాగ మార్పిడి హక్కులు ఉండవని, పోలీస్‌స్టేషన్లలో పెట్రోలింగ్, ప్రాథమిక విధులు నిర్వహించే సిబ్బంది సివిల్ పోలీసుల కొరతను అధిగమించడానికి ఈ విధంగా అటాచ్‌మెంట్ చేస్తున్నామన్నారు. నగరంలో ప్రశాంతత ఉన్నప్పుడే పెట్టుబడులు వచ్చి ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని, నగరానికి తద్వారా రాష్ట్రానికి మంచిపేరు వస్తుందన్నారు.

# జన జాతర.. కొమురవెల్లి

**పట్నం.. పరవశం కొమురవెల్లి క్షేత్రానికి**

**పోటెత్తిన భక్తులు వైభవంగా పట్న వారం..**

**50 వేల మంది భక్తులు హాజరు నేడు పట్నం, అగ్నిగుండం**



చేర్యాల, జనవరి 19: గజ్జెల లాగులు.. ఢమరుక నాదాలు డోలు చప్పుళ్లు అర్చకుల పూజలు%ొ%. ఒగ్గు కథ పూజారుల పట్నాలు, పోతరాజుల విన్యాసాలు.. మహిళల బోనాల సమర్పణతో ఆదివారం మల్లన్న క్షేత్రం పులకించిపోయింది. సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మల్లికార్జున బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన పట్నం వారానికి 50 వేల మంది వరకు భక్తులు హాజరయ్యారు. బ్రహ్మోత్సవాల్లో మొదటి వారాన్ని పట్నం వారంగా పిలువడం ఆనవాయితి. పట్నం వారానికి హైదరాబాద్ భక్తులు భారీగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని, పెద్ద పట్నం వేసి అగ్నిగుండం దాటుతారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన బంధువులు, స్నేహితులతో కలిసి దర్శించుకున్నారు. ఉత్సవాలకు శనివారం సాయంత్రం నుంచే భక్తులు కొమురవెల్లి క్షేత్రానికి రావడం ప్రారంభమైంది. ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు, బైక్‌లపై భారీగా భక్తులు వచ్చారు. ఉదయం ఐదు గంటలకు ప్రారంభమైన దర్శనాలు రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగాయి. ధర్మ దర్శనానికి నాలుగు గంటలు, ప్రత్యేక దర్శనానికి 2.30 గంటలు, శీఘ్ర దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. ఆలయ ఈవో కె.రామాంజనేయులు, కమిటీ సభ్యులు, అర్చకులు, ఒగ్గు పూజారులు భక్తులకు సేవలందించారు. అద్దె గదుల వద్ద చిలుకపట్నం, గంగరేగు చెట్టు వద్ద నజరు పట్నం, మహా మండపంలో ముఖ మండప పట్నాలు వేసి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. స్వామి వారికి కల్యాణం నిర్వహించడంతో పాటు అమ్మవార్లకు ఒడి బియ్యం పోయడం, అభిషేకం, అర్చన తదితర పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు మల్లన్నను దర్శించుకుని పట్నాలు వేసి, మల్లన్న గుట్ట పైన ఉన్న ఎల్లమ్మకు బోనాలు సమర్పించారు. సిద్దిపేట, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, జనగామ తదితర జిల్లాల నుంచి వచ్చే దారులన్నీ కొమురవెల్లి క్షేత్రం వైపే పరుగులు తీశాయి. రెండు కిలోమీటర్ల మేర దారులు భక్తులతో నిండిపోయాయి. సోమవారం మల్లన్న ఆలయ వర్గాల సహకారంతో హైదరాబాద్ ఒగ్గు పూజారుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ భక్తులు మల్లన్న క్షేత్రంలోని కల్యాణ వేదిక వద్ద పెద్ద పట్నం వేసి అగ్నిగుండం తయారు చేస్తారు. పట్నం వారానికి వచ్చిన భక్తులు పెద్ద పట్నం, అగ్నిగుండం దాటి స్వామి వారిని మరోసారి దర్శించుకుంటారు. అనంతరం, నల్ల పోచమ్మ, కొండ పోచమ్మ ఆలయాలకు వెళ్లి అక్కడ అమ్మవార్లకు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 సోమవారం 20-1-2025

# బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించాలి

## సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటి సభ్యులు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజా అవసరాలను గాలికి వదిలేసి సంవత్సరాలు గడుస్తున్నా బ్రిడ్జి నిర్మాణ పనులు ఎక్కడికక్కడే ఉన్నాయని వాటిని త్వరగా పూర్తి చేసి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తోలగించాలని సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటి సభ్యులు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి ఉడ్డెంగడ్డ రైల్వేస్టేషన్ నూతన బ్రిడ్జి వద్ద సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్య అధ్యక్షతన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన రుద్రకుమార్ మాటాక్లడుతూ మైలార్‌దేవ్‌పల్లి ఉడ్డెంగడ్డ రైల్వే స్టేషన్ దగ్గర నిర్మిస్తున్నటువంటి ఫ్లై ఓవర్ దాదాపు నాలుగు సంవత్సరాల కాలం కిందట కోట్ల రూపాయలతో ప్రారంభించారన్నారు. ఇందుకు అడ్డుగా ఉన్న ఇళ్లను చుట్టు పక్కల కూలగోట్టి రోడ్డును వెడల్పు చేయడం జరిగిందన్నారు. ఈ బ్రిడ్జి మైలార్‌దేవ్‌పల్లి నుంచి శాస్త్రీపురం, వట్టెపల్లికి వెళ్లే దారిలో నిర్మిస్తున్నారరని ఈ దారి మూసి వేయడంతో అక్కడున్న ప్రజలు మొయిన్ రోడ్డుకు రావాలంటే మొత్తం రౌండ్ తిరిగి వచ్చేసరికి 4%-%5 కిలోమీటర్లు అవుతుందన్నారు. పలుమార్లు స్థానికులు తమ దష్టికి తీసుకువచ్చారన్నారు. బ్రిడ్జి సందర్శించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఎంపీ అసదుద్దీన్ ఒవైసి, చేవెళ్ల ఎంపీ కొండా విశస్త్ర్వశ్వర్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, కార్పొరేటర్లు వెంటనే స్పందించి ప్రభుత్వ అధికారలతో, కాంట్రాక్టర్లతో చర్చించి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఒక వేళ పరిష్కారం చేయకపోతే బస్తీలో ఉన్న ప్రజలతో ఏకం చేసి న్యాయపోరాటానికి సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు ఎన్.జంగయ్య, బచ్చలకూర స్వామి, మధుసుధన్‌రెడ్డి, శ్రీనివాస్, భీమయ్య, చాంద్‌పాషా, ఇమ్రాన్, జహంగిర్ తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ టోర్నమెంట్ విజేతగా ఏపూర్ జట్టు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** గుండ్రాంపల్లి గ్రామంలో జరిగినటువంటి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో ఏపూర్ గ్రామ జట్టు విజేతగా నిలవడం జరిగింది. ఈ సందర్భంగా ఏపూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ లింగస్వామి గెలిచిన జట్టుకు కప్పు అందజేసీ మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని క్రీడాకారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గుమ్మి నరేష్ రెడ్డి, ఆరూరి పరమేష్, బండ శివ, సామా నరేష్ రెడ్డి, గోపగోని శివ, బండ శంకర్, బియ్యపు మహేష్, విజయ్, భరత్ లు పాల్గొన్నారు.

# శుభకార్యానికి హాజరైన నాయకులు



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్) :** మండల పరిధిలోని పెదనేమిల గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కాసోజు సుమలత మదనాచారిల మనవడు బారాసాల కార్యక్రమం పెదనెమిలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు భూ రెడ్డి సంజీవరెడ్డి కళ్లెం కృష్ణా రెడ్డిలి మండల కాంగ్రెస్ నాయకులు జటంగి గణేష్ యాదవ్,బంటు బద్రీ,ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి,సజ్జన్ నాయక్,రవీందర్ నాయక్,శ్రీను,సామ ఉపేందర్ రెడ్డి,పసుల అశోక్ యాదవ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరైనారు.

# ముదిరాజ్ సంక్షేమ సంఘం శంకర్పల్లి మండల 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్పల్లి మండలం ముదిరాజ్ సంక్షేమ సంఘం 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ శ్రీ కిచ్చన్నపల్లి నారాయణ ముదిరాజ్ అధ్యక్షులు, నీలం మధు ముదిరాజ్ మెదక్ ఎంపీ కంటెస్టెడ్, వాటికి శ్రీహరి ముదిరాజ్ ఎమ్మెల్యే మక్తల్ అందే బాబు ముదిరాజ్ ఎమ్మెల్యే కంటెస్టెడ్ షాద్నగర్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ గార్లచే 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడమైనది ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ సంక్షేమ సంఘం శంకర్పల్లి మండల అధ్యక్షులు తలారి మైసయ్య ముదిరాజ్ ఉపాధ్యక్షులు మన్నే వెంకటేష్ ముదిరాజ్ కార్యవర్గం రాములు ముదిరాజ్ శ్రీనివాస్ ముదిరాజ్ పాండు ముదిరాజ్ జంగయ్య ముదిరాజ్ నర్సింలు ముదిరాజ్ తిరుపతి ముదిరాజ్ వెంకట్రామ్ ముదిరాజ్ వెంకటేష్ ముదిరాజ్ సుధీర్ ముదిరాజ్ సుధాకర్ ముదిరాజ్ కృష్ణ ముదిరాజ్ తలారి యాదగిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 21 న మునుగోడులో గ్రామ సభ

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడులో ఈనెల 21 మంగళవారం రోజున గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉదయం 10 గంటలకు గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొనాలనీ కోరారు..




# సీపీఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి





**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీపీఐ ముందుండి పోరాడుతుందని రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్ కోరారు. రాజేంద్రనగర్ సీపీఎం పార్టీ మండల కమిటి సభ్యులు భాస్కర్ అధ్యక్షతన ఆదివారం మర్కండేయనగర్, బాబుల్‌రెడ్డినగర్ ప్రాంతాల్లో మహాసభలకు అయ్యే ఖర్చు ఆర్థిక సహకారం చేయాలని కోరుతూ కరపత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయడం కోసం నిత్యం ప్రజల సమస్యల పైన పోరాడుతున్న పార్టీ సీపీఎం పార్టీ కాబట్టి బస్తీలో ప్రజల వద్దకు వెళ్లి ఈ మహాసభల నిర్వహణకయ్యే ఖర్చు ఆర్థిక సహకారం చేయాలని కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ సీపీఎం పార్టీ ఉద్యమాల దిక్సూచి, పోరాటాల సారధి, కష్టజీవుల గొంతుక అని ఆదరించడం జరిగిందన్నారు. ఈ మహాసభలు ఈ నెల 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతాయన్నారు. మహాసభల విజయవంతం చేసేందుకు పరిశ్రమల యజమానులు, బిజినెస్ మాన్లు, ప్రజలు, కార్మికులు, మేధావులు, విద్యార్థులు తోచిన ఆర్థిక సహకారం చేసి ప్రజా పోరాటాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటి సభ్యులు ఎన్.జంగయ్య, బచ్చలకూర స్వామి, వెంకటయ్య, జి.ఎం.చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వస్తే ఆందోళన చెందొద్దు

### ధైర్యమే చికిత్సకు ఉపయోగపడుతుంది

### క్యాన్సర్ అవగాహన సదస్సు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



**గండిపేట్(క్రైం మిర్రర్):** క్యాన్సర్ బారినపడిన వారు ఆందోళన చెందకుండా ధైర్యంతో చికిత్స చేయించుకుంటే తగ్గుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. ఎలాంటి వ్యాధులకు అయినా ధైర్యమే సగం బలమని ఆయన పేర్కొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పద్మశాలిపురంలోని మార్కండేయన భవన్‌లో కిమ్స్ ఆసుపత్రి ఆంకాలజీ విభాగం అధిపతి మధు దేవరశెట్టి ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో చాలా మంది యువత మద్యం అధికంగా సేవిస్తున్నాన్నారు. అధిక మద్యం సేవించడం, సిగరేట్లు తాగడం, గ్రుల్కాలు తినడం ఇలాంటి అలవాట్లు అన్ని క్యాన్సర్ కారకాలని వైద్యులు చెబుతున్నా పెడచెవిన పెడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి రోజుస ఉదయం వ్యాయామాన్ని అలవాటుగా చేసుకోవాలన్నారు. అయితే ఎంత జాగ్రత్తలు తీసుకున్నప్పటికి అప్పుడప్పుడు వ్యక్తులకు వ్యాధులు ప్రబలడం సహజమేనని చెప్పారు. ఇలాంటి సమయంలో అనవసర ఆందోళన చెందకుండా ధైర్యంతో తగిన చికిత్స చేయించుకోవాలన్నారు. ఎలాంటి వ్యాధినైనా ధైర్యంతో ఎదుర్కొవచ్చని, సగం చికిత్సల పని చేస్తుందని వివరించారు. కిమ్స్ ఆసుపత్రి క్యాన్సర్ వైద్య నిపుణులు మధు దేవరశెట్టి మాట్లాడుతూ సరైన అవగాహన లేక చాలా మంది క్యాన్సర్ బారినపడుతున్నారన్నారు. జీవనశైలిలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా క్యాన్సర్ దరి చేరకుండా జీవించోచ్చు అన్నారు. హైదరాబాద్ నగరం ఎలాంటి క్యాన్సర్లునైనా తగ్గించే అధునాతన వైద్యం అందుబాటులో ఉందన్నారు. ఒకప్పుడు క్యాన్సర్‌కు ఆందోళన చెందేవారని ప్రస్తుతం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వివరించారు. అయితే క్యాన్సర్ బారినపడిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే దరి చేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దష్టిసారించాలని సూచించారు. ఈ సందర్భంగా కిమ్స్ వైద్యులు స్థానికులకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ అన్వర్ అహ్మద్, డాక్టర్ కార్తీక్, డివిజన్ అధ్యక్షులు ధనుంజయ్, కాశి గారి యాదగిరి, గంజి వెంకటేష్, సరికొండ వెంకటేస్, మన్న వెంకటేష్,యాంజలశేఖర్, బాస శ్రీనివాస్, ఓం ప్రకాష్,మామిడి శెట్టి శ్రీనివాస్, గట్టయ్య,డి.వి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ నెమలినగర్‌లో మహాసభల విజయవంతం కోసం సహకరించాలని కరపత్రాలు పంపిణి చేసిన సీపీఎం నాయకులు





గండిపేట్(క్రైం మిర్రర్): సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయడం కోసం నిత్యం ప్రజల సమస్యలపై పోరాడుతున్న పార్టీ సీపీఎం పార్టీ కాబట్టి సీపీఎం పార్టీ మణికొండ మున్సిపాలిటీ నెమలినగర్ ప్రజల వద్దకు వెళ్లి మహాసభల నిర్వహణకు అయ్యే ఖర్చు ఆర్థిక సహకారం చేయాలని కరపత్రాలను కోరుతున్నట్లు రంగారెడ్డి జిల్లా కమిటి కార్యవర్గ సభ్యులు డి.జగదీష్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కరత్‌లు తెలిపారు. గండిపేట మండల సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎం.అశోక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అత్యిధులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయడం కోసం నిత్యం ప్రజల సమస్యల పైన పోరాడుతున్న పార్టీ సీపీఎం పార్టీ కాబట్టి బస్తీలో ప్రజల వద్దకు వెళ్లి ఈ మహాసభల నిర్వహణకయ్యే ఖర్చు ఆర్థిక సహకారం చేయాలని కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ సీపీఎం పార్టీ ఉద్యమాల దిక్సూచి, పోరాటాల సారధి, కష్టజీవుల గొంతుక అని ఆదరించడం జరిగిందన్నారు. ఈ మహాసభలు ఈ నెల 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతాయన్నారు. మహాసభల విజయవంతం చేసేందుకు పరిశ్రమల యజమానులు, బిజినెస్ మాన్లు, ప్రజలు, కార్మికులు, మేధావులు, విద్యార్థులు తోచిన ఆర్థిక సహకారం చేసి ప్రజా పోరాటాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి డప్పు ప్రవీణ్‌కుమార్, నాయకులు నాగేష్‌గౌడ్, రాఘవేందర్, రామాంజనేయులు, లక్ష్మణ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన పెత్తందారులపై పోరాటం చేసిన పండుగ సాయన్న

## పండుగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో పాల్గొన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, వాకాటి శ్రీహరి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాబిన్ హుడ్ గా పిలిచే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన పండుగ సాయన్న పెత్తందారుల రజాకార్ల అరాచకాలతో అల్లాడుతున్న పేదల పక్షాన పోరాటం సాగించి పేదల గిన్నెలో అన్నం అయ్యాడని కొనియాడిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి ముదిరాజ్. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ చందన చెరువు కట్టపై ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి పండుగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మహేశ్వరం మక్తల్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి వాకాటి శ్రీహరి ముదిరాజ్ హాజరై పండుగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. బహుజనుల కోసం పోరాడిన వీరుడు పేద ప్రజల ఆకలి తీర్చడం కోసం పెత్తందారులు రజాకర్లపై పోరాడి రజాకార్ల రాక్షసత్వానికి బలైన పండుగ సాయన్న చరిత్రను ముందు తరాలకు తెలిసేలా పాఠ్యపుస్తకాలలో ప్రచురించాలని ముదిరాజ్ బిడ్డలం అయిన మనమంతా పండుగ సాయన్న చరిత్రను భావితరాలకు తెలిసేలా కార్యచరణ చేపట్టాలని ముదిరాజ్ బిడ్డలంతా చదువుకొని చైతన్యవంతులు కావాలని రాజకీయ ఉద్యోగ వ్యాపార రంగాలలో తమ ప్రతిభను చాటాలని తెలుపుతూ, ముదిరాజులను బిసి డి నుండి బీసీ ఏలోకి మార్చుటకు పోరాటం చేస్తామని అందుకుగాను ఎంపీ ఎమ్మెల్యేలు చైర్మన్ మేయర్ల పదవుల్లో మన సంఖ్యను పెంచుకొని మన అభ్యున్నతికి కావలసిన డిమాండ్లను నెరవేర్చుకోవడానికి అవకాశం ఉంటుందని ప్రతి ఒక్క ఆ దిశగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ బడంగ్పేట్ కార్పొరేషన్ మేయర్లు దుర్గా దీప్లాల్, చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, స్థానిక కార్పొరేటర్ పోరెడ్డి పద్మ భాస్కర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దండు గణేష్, మీర్‌పేట్ కార్పొరేషన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శివ శంకర్ ముదిరాజ్, సభ అధ్యక్షులు దయానంద్ ముదిరాజ్, మీర్‌పేట్ కార్పొరేషన్1,2 బిజెపి అధ్యక్షులు బిక్షపతి చారి, ముఖేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 21న పొల్కంపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో ఈ నెల 21న మంగళవారం వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామంలోని రైతు వేదికలో ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని లయన్స్ క్లబ్ ఆమనగల్లు అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, క్లబ్ పిఆర్ఓ ఎంఏ పాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మధుమోహ, కంటి, దంత, వైద్య ఆరోగ్య సమస్యలతో పాటు అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి పోల్కంపల్లి గ్రామ ప్రజలు, పరిసర గ్రామాల ప్రజలు హాజరై సద్వినియోగపరుచుకొని విజయవంతం చేయాలని వారు కోరారు.



## ఘనంగా బుద్వేల్ శ్రీశ్రీ ఈదమ్మ దేవాలయంలో బోనాలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ గ్రామంలోని శ్రీశ్రీ ఈదమ్మ తల్లి దేవాలయంలో బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శ్రీనివాస సేవా సమితి చైర్మన్ సాయిమాలిక్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ అనంతరం వచ్చే ఆదివారం బుద్వేల్ గ్రామంలో శ్రీశ్రీ ఈదమ్మ తల్లి బోనాల పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించుకోని తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ పూజల్లో పెండ్యాల రేణుకశ్రీనివాస్, పెండ్యాల శ్రీధర్, శివ, ప్రదీప్, సన్నీరాజ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన క్రీడా సంస్కృతిక పోటీలు



**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలో రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాలలో జరుగుతున్న నాలుగవ క్రీడా సాంస్కృతిక పోటీలో భాగంగా రెండవ రోజు కూడా వివిధ క్రీడా సాంస్కృతిక పోటీలను కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక పోటీలలో భాగంగా జానపద, దేశభక్తి గీతాలలో పోటీలను నిర్వహించారు. ఆ తర్వాత వక్తృత్వము, కార్టూన్స్, క్లే మోడలింగ్ వంటి వివిధ పోటీలను నిర్వహించారు. క్రీడా పోటీలలో భాగంగా బాలికలు, పురుషుల విభాగంలో వాలీబాల్, బాస్కెట్బాల్, రన్నింగ్ , క్రికెట్, క్యారమ్స్, టిటి వంటి వివిధ పోటీలను నిర్వహించారు. రెండవ రోజు నిర్వహించిన వివిధ పోటీలకు సంబంధించిన విజేతలను చివరి రోజు అయిన సోమవారం విజేతలను ప్రకటిస్తామని ఫోర్త్ ఇంటర్ కాలేజీట్ స్పోర్ట్స్ గేమ్స్ కల్చరల్ అండ్ లిటరరీ మీట్ 2025 చైర్మన్ డాక్టర్ పి.ప్రశాంత్ ప్రకటించారు. విద్యార్థులు క్రీడా సాంస్కృతిక పోటీలలో పాల్గొనడం వలన పోటీ తత్వంను పెంపొందించుకొని గెలుపు ఓటములను సమానంగా చూసే విధంగా మలుచుకునే విధంగా తోడ్పడుతుందని వివరించారు అదేవిధంగా శారీరకంగా మానసికంగా పరిపక్వతలను పెంపొందించుటకు కూడా ఈ పోటీ లు ఉపయోగపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మల్యాల అసోసియేట్ డీన్ డాక్టర్ చీనా మోజర్ల, ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య, డాక్టర్ వెంకటలక్ష్మి, డాక్టర్ కళాధర్ బాబు, డాక్టర్ షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.



## పేదలకి చట్ట పరిధిలో ఉన్న హక్కులను పరిరక్షించండి..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** మియాపూర్ డివిజన్ లోని సర్వేనెంబర్ 28 సిఆర్పిఎఫ్ సమస్య పరిష్కరించాలని శేరిలింగంపల్లి బిజెపి పార్టీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ ఆద్వర్యం లో పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని కలిసిన మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు మరియు నడిగడ్డ తండ సుభాష్ చంద్రబోస్ నగర్ ఓంకార్ నగర్ కాలనీ వాస్తవ్యులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది విశ్వేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యని పరిష్కరించడానికి సహకరిస్తానని చెప్పడం జరిగింది ఇట్లు మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ మియాపూర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు పార్నంది మాణిక్ రావు నడిగడ్డ తాండ వాస్తవ్యులు నాయిని రత్నకుమార్ రవీందర్ నాయక్ సుభాష్ చంద్రబోస్ నగర్ వాస్తవ్యులు వెంకట్ ఓంకార్ నగర్ కాలనీ వాస్తవ్యులు పత్తి భాషా శివ కప్పెర జంగయ్య లు పాల్గొన్నారు.

## పల్లె పోరుకు అంతా సిద్ధం.. నోటిఫికేషన్ ఎప్పుడొచ్చినా పోటీకి రెడీ అంటున్న ఆశావహులు..!!




**జగిత్యాలజిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** ప్రస్తుతం జిల్లాలో పల్లె పోరు సందడి కనిపిస్తోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు. ఫిబ్రవరి రెండో వారంలోగా రిజర్వేషన్లపై ప్రకటన వెలువడుతుందన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో నోటిఫికేషన్ ఎప్పుడొచ్చినా ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామంటూ ఆశావహులు ఓటర్లను ఆకర్షించే పనిలో బిజీగా ఉన్నారు.ఇప్పటి నుంచే అక్కడక్కడ తాయిలాలు పంపిణీ చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం పంచాయతీలు, వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరుగనుండగా మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణను పూర్తి చేయనున్నారు. రిజర్వేషన్ల ప్రక్రియ, నోటిఫికేషన్ విడుదల కాకముందే కొందరు ఆశావాహులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.సంక్రాంతి సందర్భంగా కొన్ని గ్రామాల్లో ఓటర్లను ఆకర్షించేందుకు ఇంటింటికి మటన్, పతంగులు పంపిణీ చేశారు. గ్రామాల్లో జరిగే చిన్న చిన్న ఫంక్షన్లకు అటెండ్ అవుతూ దగ్గరుండి పనులు చక్కబెడుతున్నారు. గ్రామాల్లో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలకు హాజరై తోచినంత సాయం చేస్తున్నారు. యువతను ఆకర్షించేందుకు స్పోర్ట్స్ కిట్స్ సరఫరా చేస్తూ ట్రోఫీలు కండక్ట్ చేస్తున్రు. పార్టీలకనుగుణంగా మద్దతు ఇవ్వాలని ముఖ్య నేతల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

## కన్నుల పండుగగా మల్లన్న కళ్యాణ మహోత్సవం...





**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం మల్లన్న స్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం లాగే నార్సింగిలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని నిర్వహకులు తెలిపారు. మల్లన్న ఆశీస్సులతో రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు అష్టఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ పూజల్లో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, అశోక్ యాదవ్ జల్లి వెంకటేష్ మైలారం శ్రీనివాస్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మై గ్రేడ్ కార్మికులను మోసం చేస్తున్న బడా కార్పొరేట్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యాదర్శి పానుగంటి పర్వతాలు



**గండిపేట్(క్రైం మిర్రర్):** భవన నిర్మాణ రంగంలో మై గ్రేడ్ కార్మికులను నిలువునా మోసం చేస్తున్న బడా కార్పొరేట్ కన్‌స్ట్రక్షన్ కంపెనీలపైన చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్న బడా కన్‌స్ట్రక్షన్స్ నిర్మాణ రంగంలో పని చేస్తున్న ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పని చేస్తున్న మై గ్రేడ్ కార్మికులను కంపెనీలు నిలువునా మోసం చేస్తున్నాయని ఆ కంపెనీ యాజమాన్యలపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆదివారం గండిపేట భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మూడవ మహాసభకు ఆయన ముఖ్య అతిధిగా హజరై మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులకు భవన నిర్మాణ కార్మిక చట్టం ప్రకారం వేతనాలు చెల్లించకుండా మై గ్రేడ్ లేబర్‌ను అతి తక్కువ వేతనాలు ఇచ్చి పని చేయించుకుంటూ వారిని ఆర్థికంగా దోపిడికి గురి చేస్తున్నారన్నారు. లేబర్ అడ్డాల వద్ద మౌలిక సదుపాయాలు, మంచినీళ్లు, టాయిలెట్స్ లేక అడ్డాల వద్ద కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని లేబర్ అధికారులు తక్షణమే అన్ని లేబర్ అడ్డాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ మహాసభలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్‌రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మల్లేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె.చందుయాదవ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్, జిల్లా కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి, మండల నాయకులు స్వామి, బాబురావు, మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ కార్డుల జారీ విధానం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం

### చేసిన మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి



**గుండాల క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా:గుండాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు పేద ప్రజలకు అందడం లేదని వారి కార్యకర్తలకు మాత్రమే అందుతున్నాయని అన్నారు. ఒక గ్రామానికి 25 రేషన్ కార్డులు ఇస్తున్నారు. అంటే అది మీ కార్యకర్తలే కదా అని ఆరోపించారు. రుణమాఫీ విషయములు అప్పులు చేసి బ్యాంకుల్లో రెండు లక్షల పైన వారు చెల్లించిన కూడా ఇంతవరకు రెండు లక్షల రుణమాఫీ కాలేదని ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసుకుని పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూడాలని లేనిచో ప్రజలే ప్రభుత్వా పై తగు చర్యలు తీసుకుంటారని అన్నారు. అనంతరం ఇటీవల సీతారాంపురం గ్రామంలో అకాల మరణం చెందిన వనమోజు సందీప్ కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కోల్కొండ లక్ష్మీ రాములు,తదితరులు పాల్గొన్నారు.




## డ్రైవర్ అవసరంలేని ట్రాక్టర్ ఇది

చూడటానికి కొంచెం విచిత్రంగా కనిపించే ఈ వాహనం రోబో ట్రాక్టర్ ఇది ఎలాంటి నేలనైనా నిమిషాల్లో ఇట్టే దున్నేస్తుంది. సమతలమైన నేలల మీదనే కాదు, ఎగుడు దిగుడు నేలల మీద కూడా సునాయాసంగా ప్రయాణిస్తుంది. ఈ రోబో ట్రాక్టర్ నడపడానికి డ్రైవర్ కూడా అవసరం లేదు. జపానీస్ కంపెనీ 'కుబోటా ట్రాక్టర్ కార్పొరేషన్' ఇటీవల ఈ రోబో ట్రాక్టర్‌ను 'కుబోటా ఆల్ టెరేన్ రోబో%- కేఏటీఆర్' పేరుతో రూపొందించింది. దీనికి అధునాతన సెన్సర్లు, శక్తిమంతమైన కెమెరా అమర్చడం వల్ల ఇది అవరోధాలను గుర్తించి, తన దిశను ఎంపిక చేసుకోగలదు. ఇది డీజిల్‌తోను, బ్యాటరీతోను కూడా పనిచేయగలదు. ఈ ట్రాక్టర్ సునాయాసంగా 130 కిలోల బరువును కూడా మోసుకురాగలదు. చిన్న చిన్న పొలాల్లో వాడటానికి అనువుగా తీర్చిదిద్దిన ఈ ట్రాక్టర్‌కు సీఈఎస్-2024 ప్రదర్శనలో సందర్శకుల ప్రశంసలు లభించాయి.



# ఈ ఏడాది ప్రపంచ రూపురేఖలను మార్చే ఆర్కిటెక్చర్ ప్రాజెక్ట్‌లు!

**ఎంతోమంది రాజులు రాజ్యాలేలారు.. కాలంతో పాటు కనుమరుగైపోయారు. అయితే వారు కట్టిన కట్టడాలు మాత్రం ఇప్పటికీ వారి ఉనికిని తెలియజేస్తూ ఉన్నాయి. కట్టడాలకు అంత చరిత్ర ఉంది. ఇప్పుడు కూడా కొంత మంది ఆర్కిటెక్చర్లు లేదా సంస్థలు కనీవినీ ఎరుగని కట్టడాలను నిర్మించి అక్కడి ప్రాంతాల రూపురేఖలనే మార్చేస్తున్నాయి. ఇప్పటికే ఇలాంటి నిర్మాణాలు భూమిపై అనేకం ఉన్నప్పటికీ.. ఈ ఏడాది (2025) 11 ఆర్కిటెక్చర్ ప్రాజెక్ట్‌లు సిద్ధమవుతున్నాయి. వాటి గురించి ఇక్కడ వివరంగా తెలుసుకుందాం.**

ప్రపంచంలోని మూడో అతిపెద్ద చేపల మార్కెట్‌గా ప్రసిద్ధి చెందిన 'సిడ్నీ ఫిష్ మార్కెట్' మరింత పెద్దదికానుంది. దీనికోసం ఆర్కిటెక్ట్‌లు, ఆస్ట్రేలియన్ సంస్థ ముందడుగు వేసాయి. లాజిస్టిక్‌లు, ఇతర కార్యకలాపాలు గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్వహించనున్నారు. పై అంతస్తులలో సందర్శకుల కోసం మార్కెట్ హాల్, వేలం హాలు ఉంటాయి. ఇక్కడ రెస్టారెంట్‌లు, రిటైలర్లు పాంటూన్‌లు వంటివన్నీ చూడవచ్చు.

**గ్రాండ్ రింగ్, ఒసాకా (జపాన్)**

ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు.. జపాన్ రెండవ నగరమైన ఒసాకాలో నిర్వహించే ఎక్స్‌పో 2025 కార్యక్రమానికి 28 మిలియన్ల మంది సందర్శకులు హాజరయ్యే అవకాశం ఉంది. వేదిక మధ్య భాగంలో ఉంటుంది. గ్రాండ్ రింగ్ వృత్తాకార చెక్క నిర్మాణంతో పూర్తవుతుంది. 1970లో ఒసాకా మొదటిసారిగా ఎక్స్‌పోను నిర్వహించినప్పుడు, ఆ సమయంలో అత్యంత ప్రసిద్ధి చెందిన అవాంట్-గార్డ్ జపనీస్ వాస్తుశిల్పులు భారీ స్పేస్-ఫ్రేమ్ పైకప్పును నిర్మించారు. దాదాపు 6,46,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో, ఇది ప్రపంచంలోని అతిపెద్ద చెక్క భవనాలలో ఒకటిగా రికార్డ్ క్రియేట్ చేయనుంది.



### కెనడియన్ స్కూల్, చోలులా (మెక్సికో)

మెక్సికోలోని చోలులాలోని ఆర్కిటెక్చర్ సంస్థ సోర్డో మడలెనోస్ కెనడియన్ స్కూల్ ప్రాజెక్ట్ చేపట్టింది. ప్రకృతిలో మమేకమయ్యే ఈ ప్రాజెక్ట్ ఇతర ప్రాజెక్టులకంటే భిన్నంగా ఉంటుంది. అయితే ఇది చాలా అద్భుతంగా ఉంటుంది. మెక్సికన్ ఆర్కిటెక్ట్ ఫెర్నాండో సోర్డో మడలెనో.. దీనిని పర్యావరణంతో మిళితం చేయడంతో పాటు భవనం కూడా ఆట స్థలంలో భాగమవుతుందని పేర్కొన్నాడు.

**లైఫ్ అండ్ మైండ్ బిల్డింగ్, ఆక్స్‌ఫర్డ్ (యూకే)**

లైఫ్ అండ్ మైండ్ బిల్డింగ్ అనేది యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్ చరిత్రలో అతిపెద్ద నిర్మాణ ప్రాజెక్ట్. ఈ నిర్మాణ డిజైన్ సూత్రాలు విద్యాసంబంధమైన వాటికి దగ్గరగా ఉన్నాయి. లోపల ఫ్లెక్సిబుల్ ల్యాబ్ స్పేస్‌లు వివిధ విభాగాల అవసరాలకు



అనుగుణంగా ఉంటాయి. ఇది కూడా గొప్ప ఆర్కిటెక్చర్ నిర్మాణాలలో ఒకటిగా ఉంటుంది.

**టెక్కో అంతర్జాతీయ విమానాశ్రయం, నమ్ పెన్ (కంబోడియా)**

కంబోడియా దాని రాజధాని నమ్ పెన్.. అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మరింత పెద్దది కానుంది. ఇది ఇప్పటి కంటే ఆరు రెట్లు ఎక్కువ మంది సందర్శకులను నిర్వహించగల సామర్థ్యం పొందనుంది. పర్యాటకుల సంఖ్యను పెంచడానికి మాత్రమే కాకుండా.. ప్రాంతీయ విమానయాన కేంద్రంగా మారడానికి దీనిని సిద్ధం చేస్తున్నారు. సిటీ సెంటర్‌కు దక్షిణంగా 12 మైళ్ల దూరంలో ఉన్న ఈ టెర్మినల్ భవనం ఆగ్నేయాసియాలో అతిపెద్దది.

**సౌత్ స్టేషన్ రీడెవలప్‌మెంట్, బోస్టన్ (ఇంగ్లాండ్)**

న్యూ ఇంగ్లాండ్‌లో అత్యంత రద్దీగా ఉండే గ్రౌండ్ ట్రాన్స్‌పోర్ట్ హబ్ అయిన బోస్టన్ సౌత్ స్టేషన్‌ను కూడా రీడెవలప్‌మెంట్ చేయనున్నారు. ఇది పూర్తయితే.. బస్సు, రైలు సామర్థ్యం వరుసగా 50 శాతం, 70 శాతం పెరుగుతుంది. 1899 నుంచి అలాగే ఉన్న ఈ నిర్మాణం కొత్త హంగులు సంతరించుకోనుంది.

**గోథే ఇన్‌స్టిట్యూట్, డాకర్ (సెనెగల్)**

"నోబెల్ ఆఫ్ ఆర్కిటెక్చర్"గా ప్రసిద్ధి చెందిన ప్రిట్జ్‌కర్ ప్రైజ్‌ని.. మొట్టమొదటి ఆఫ్రికన్ విజేత ఫ్రాన్సిస్ కేరే తన స్వదేశీ ఖండంలో నిర్మించిన వాతావరణాన్ని మార్చనున్నారు. 18,300 చదరపు అడుగుల భవనం వక్రతలు చుట్టుపక్కల ఉన్న పందిరి రూపురేఖలను ప్రతిబింబించేలా రూపొందించారు. దీనిని ప్రధానంగా స్థానికంగా లభించే ఇటుకలతో నిర్మించారు. కాగా ఇది ఈ ఏడాది మరింత సుందరంగా మారనుంది.

**అర్బన్ గ్లెన్, హాంగ్‌జౌ (చైనా)**

బీజింగ్‌లోని సీసీటీవీ హెడ్‌క్వార్టర్స్.. చైనాలోని అత్యంత ప్రసిద్ధి చెందిన సమకాలీన భవనంగా మారనుంది. తూర్పు నగరమైన హాంగ్‌జౌలో దాదాపు 9,00,000 చదరపు అడుగుల ఆఫీసు, హోటల్, విశ్రాంతి స్థలాన్ని కలిగి ఉన్న ఒక జత టవర్‌లు అర్బన్ గ్లెన్‌లో అత్యంత అద్భుతమైనవిగా రూపుదిద్దుకోనుంది.

**రియాద్ మెట్రో, రియాద్ (సౌదీ అరేబియా)**

2020లలో సౌదీ అరేబియాలో ఈ రియాద్ మెట్రో వెంచర్‌లను ప్రకటించారు. ఇది క్యూబ్ ఆకారంలో ప్రపంచంలోనే అతిపెద్ద నిర్మాణాలలో ఒకటిగా మారనుంది. ఇది ఆరు లైన్లతో ఉంటుంది. దీని రోజువారీ సామర్థ్యం రోజుకు 3.6 మిలియన్లు. ఈ ప్రాజెక్టు నవంబర్‌లో ప్రారంభమైంది.

**స్కైపార్క్ బిజినెస్ సెంటర్, లక్సెంబర్గ్ (ఫ్రాన్స్)**

యూరప్ దేశంలోని కొత్త పబ్లిక్ భవనాలు కనీసం 50 శాతం కలపను కలిగి ఉండాలని అనుకుంటున్నారు. ఇందులో భాగంగానే లక్సెంబర్గ్ రూపుదిద్దుకుంటోంది. ఇది ఖండంలోని అతిపెద్ద హైబ్రిడ్ చెక్క భవనాలలో ఒకటిగా మారనుంది. దీని విస్తీర్ణం 8,44,000 చదరపు అడుగులు. ఇందులో సుమారు 5,42,000 క్యూబిక్ అడుగులు కలపతో మిర్మించనున్నారు. ఈ భవనం, మొదటి దశ ఫిబ్రవరితో పూర్తవుతుంది.

**డాంజియాంగ్ బ్రిడ్జ్, తైపీ (తైవాన్)**

డాన్జియాంగ్ బ్రిడ్జ్ దాదాపు తొమ్మిదేళ్లుగా, దివంగత జహా హదీద్ సంస్థ తన వారసత్వాన్ని కొనసాగించింది. 3,018 అడుగుల పొడవైన నిర్మాణం తైవాన్ రాజధాని తైపీ గుండా ప్రవహించే తమ్సుయ్ నది ముఖద్వారం మీదుగా నాలుగు ప్రధాన రహదారులను కలుపుతుంది. మొత్తం నిర్మాణం కేవలం ఒకే కాంక్రీట్ మాస్ట్‌తో ఉంటుంది.




## స్మార్ట్‌సిటీపై ప్రభుత్వం శీతకన్ను

**భూములు సిద్ధంగా ఉన్నా పడని ముందడుగు**

హైదరాబాద్: జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం మీనమేశాలు లెక్కిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్‌సిటీ ప్రాజెక్టును మంజూరు చేసినప్పటికీ పనులు చేపట్టడానికి పరిశ్రమల మంత్రిత్వ శాఖ ముందుకురావడం లేదు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే దీనికి అవసరమైన భూసేకరణ చేసినప్పటికీ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీకి సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేయడంలో విఫలమవుతున్నారు. ఎన్ఐసీడీపీ కింద కేంద్రం గతేడాది ఆగస్టులో జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీని ప్రాజెక్టును మంజూరు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్-నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా మంజూరైన ఈ స్మార్ట్‌సిటీ మొదటి దశలో రూ. 2,361 కోట్లతో 3,245 ఎకరాల్లో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టుతో రూ. 10 వేల కోట్ల పెట్టుబడులు, 1.74 లక్షల ఉద్యోగాలు లభించనున్నాయని అంచనా. ఆటోమొబైల్, రవాణా, ఎలక్ట్రికల్ విడిభాగాలు, మెటల్స్-నాన్ మెటాలిక్ మినరల్స్, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర పరిశ్రమలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణలో భాగంగా ప్లగ్ అండ్ ప్లే, వాక్ టూ వర్క్ విధానంలో ఈ స్మార్ట్‌సిటీలను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్దేశించింది. అత్యాధునిక మౌలిక సదుపాయాల కల్పన ద్వారా భారీగా పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు సమతుల అభివృద్ధికి ఇది తోడ్పాటును అందించే అవకాశముంది. పీఎం గతిశక్తి నిబంధనల ప్రకారం ఇండస్ట్రియల్ ఇకోసిస్టం, స్కిల్డ్ వర్క్‌ఫోర్స్‌తో, విద్యా, వైద్య సదుపాయాలు, రవాణా వ్యవస్థతో కూడిన సమీకృత అభివృద్ధి, మంచినీరు, విద్యుత్, గ్యాస్, టెలికం, రోడ్డు, రైలు, ఎయిర్‌పోర్టు తదితరవాటి కనెక్టివిటీ, పర్యావరణానికి హాని కలుగని విధంగా వీటిని తీర్చిదిద్దాల్సివుంది.

**కేసీఆర్ హయాంలోనే భూసేకరణ..**

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జహీరాబాద్, న్యాలకల్, ఝరాసంఘం మండలాల పరిధిలో సుమారు 13,500 ఎకరాల్లో నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్-జహీరాబాద్(నిమ్జ్) కోసం సేకరించాలని నిర్ణయించగా, అందులో 10 వేల ఎకరాల భూసేకరణ పూర్తయింది. దీనికి పర్యావరణ అనుమతులు కూడా లభించాయి. ప్రస్తుతం కేంద్రం మంజూరు చేసిన ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ కూడా ఈ ప్రాంతంలోనే ఉంది. సంగారెడ్డి జిల్లాలోని న్యాలకల్, ఝరాసంగం మండలాల్లోని 17 గ్రామాల్లో జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతం కేంద్రంగా ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ నిర్మాణం చేయాలని నిర్ణయించారు. మొత్తం రెండు దశల్లో, దాదాపు 12,500 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు విస్తరించే విధంగా ప్రతిపాదనలున్నాయి. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్ మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్(ఎన్ఐసీడీఐటీ) ఫ్రేమ్ వర్‌లో భాగంగా.. 3,245 ఎకరాల్లో మొదటి దశలో పనులు ప్రారంభించాల్సి ఉంది.

## రుణాలు తీసుకోవడం గగనమే

**రిజర్వు బ్యాంక్ కొత్త నిబంధనలతో సామాన్యులకు తప్పని ఇబ్బందులు**




న్యూఢిల్లీ, జనవరి 4: సామాన్యులకు రిజర్వుబ్యాంక్ గట్టిషాకిచ్చింది. ఒకేసారి పలు బ్యాంకుల్లో వ్యక్తిగత రుణాలు తీసుకోవాలనుకునేవారికి సెంట్రల్ బ్యాంక్ పరిమితులు విధించింది. బ్యాంకులు విరివిగా రుణాలు మంజూరు చేస్తుండటంపై గతంలో ఆందోళన వ్యక్తంచేసిన సెంట్రల్ బ్యాంక్..వీరికి ముకుతాడువేయడానికి ఏకంగా నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది. దీంతో ఈ నూతన సంవత్సరంలో తక్కువ వ్యవధిలో పలు బ్యాంకుల్లో ఎక్కువ సంఖ్యల్లో రుణాలు తీసుకోవడం ఇక కుదరకపోవచ్చు. ఈ నూతన నిబంధనలతో ఒకేసారి పలు బ్యాంకుల్లో రుణాలు తీసుకోవడం అంత సులభం కాదు. పలువురు ఖాతాదారులు తమ సంపాదనకు మించి రుణాలు తీసుకుంటున్నారని, తిరిగి చెల్లింపులు జరపడంలో విఫలంకావడంతో బ్యాంకుల్లో నిరర్థక ఆస్తులు పెరగడానికి ఇవే కారణమని గుర్తించిన ఆర్బీఐ, వీటికి చెక్ పెడుతూ నూతన మార్గదర్శకాలను రూపొందించి విడుదల చేసింది. బ్యాంకులు తమ రుణ రికార్డులను ప్రతి పదిహేను రోజులకోసారి నివేదించాల్సి ఉండటమే ఇందుకు కారణం. గతంలో ఈ గడువు నెలరోజులుగా ఉండేది. రికార్డులు తరుచూ అప్‌డేట్ అవుతుండటం వల్ల రుణాలు తీసుకునేవారి విషయంలో ఎక్కువ తనిఖీలు జరిగే అవకాశాలుంటాయి. తద్వారా ఒకేసారి పలుచోట్ల రుణాలు తీసుకునేందుకు అవకాశం లేకపోవచ్చు. వ్యక్తిగత రుణాలు తీసుకొని ఎగ్గొట్టే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుండటంతో బ్యాంకులను ఇప్పటికే హెచ్చరించిన ఆర్బీఐ..ఈ రుణాల మంజూరుకు చెక్‌పెట్టింది. గతేడాది ఆగస్టులోనే ఈ మార్గదర్శకాలను విడుదల చేసినప్పటికీ, జనవరి 1, 2025 నుంచి అమలులోకి తేవాలని స్పష్టంచేసింది. ప్రస్తుతం ఈ కఠిన నిబంధనలు అమలులోకి రావడంతో రుణాలు తీసుకోవడం కష్టతరంకానున్నది. వేరువేరు రుణాలకు సంబంధించి ఈఎంఐలు, ప్రతినెలలో వేర్వేరు తేదీల్లో చెల్లింపులు జరుపుతుంటారు..నెల రోజులకోసారి ఆర్థిక సంస్థలు తమ రుణ సమచారాన్ని వెల్లడించడం వల్ల, బకాయిలు తిరిగి చెల్లింపులు లేదా ఎగవేతల సమాచారాన్ని అందించడానికి 40 రోజుల వరకు సమయం అవుతున్నది%ా%ఈ నూతన మార్గదర్శకాలతో 15 రోజుల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉండటంతో ఈ ఆలస్యాలు భారీగా తగ్గనున్నాయని విశ్లేషకులు వెల్లడించారు.

# రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం ట్రస్ట్ ఏర్పాటు చేయాలి

## తెలంగాణ రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో తెలంగాణ రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేసి 2025 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. లీగల్ అడ్వైజర్ బెనర్జీకి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తెలంగాణ రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్ నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెన్షనర్ల పరిస్థితి చాలా దారుణంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అందుకు ప్రభుత్వానికి రిటైర్డ్ పెన్షనర్ల తరఫున ఒక ట్రస్టు ఏర్పాటు చేయాలని ఆ ట్రస్టుకు ప్రభుత్వం నుండి పెన్షనర్ నుండి మెంబర్లుగా ఉండి ఆ ట్రస్టుకు పెన్షనర్ ద్వారా 500 రూపాయలు ప్రభుత్వం నుంచి 500 రూపాయలు జమ చేసి ట్రస్టుకు ఇవ్వడం వలన రాష్ట్రంలో ఉన్న 8 లక్షల పెన్షన్ దారుల నుండి వసూలు చేసి ట్రస్ట్ లో జమ చేస్తే కోట్ల రూపాయలు జమ అవుతాయని వారు తెలిపారు. తద్వారా పెన్షనర్లకు ఎలాంటి సమస్య వచ్చిన ఆ ట్రస్ట్ ద్వారా ఆ పెన్షనర్ కి సహాయం చేయవచ్చని తెలిపారు. పెన్షన్ల ట్రస్ట్ విషయాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ దగ్గర ప్రస్తావించామని తెలిపారు. తెలంగాణ రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ నర్సరాజు మాట్లాడుతూ ప్రభుత్వంలో అధికారులే కీలకమని వారు ఏదైనా మనసుపెట్టి పని చేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అలాంటి అధికారులను ఇబ్బంది పెట్టడం మంచి పద్ధతి కాదని, మన తెలంగాణలో నుంచి విడిపోయిన ఆంధ్రప్రదేశ్లో ఇప్పటివరకు ఉద్యోగులకు డిఏలు కూడా అన్ని క్లియర్ చేశారు తెలంగాణ అంటే ధనిక రాష్ట్రమని ప్రపంచంలో అందరికీ తెలిసిన విషయమే కానీ ఇక్కడ ఉద్యోగులకు పెన్షనర్లకు ఎటువంటి ఉపయోగం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా ప్రభుత్వానికి ఉద్యోగుల పట్ల రిటైర్డ్ ఉద్యోగుల పట్ల సదుద్దేశం కలగాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ రవీందర్, యాదయ్య గౌడ్, లీగల్ అడ్వైజర్ బెనర్జీ కోశాధికారులు అప్పారావు, కృష్ణమూర్తి, ఉదయ భాస్కర్, రిటైర్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాలలోని సరస్వతి (సాయిభారతి) జూనియర్ కళాశాల 2008-2010 సీఈసీ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం చిట్యాలలోని సామలక్ష్మీ పాపిరెడ్డి గార్డెన్ లో జరిగింది. దాదాపు 15 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో నాటి మిత్రులంతా యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారికి చదువు చెప్పిన అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. నాటి గుర్తులను నెమరేసుకున్నారు. ఎక్కడ ఉన్నా ప్రతి రెండేళ్లకు ఒకసారి కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఆటపాటలతో ఆనందంగా గడిపారు మళ్లీ కలుద్దామంటూ వీడ్కోలు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముందుండి ఏర్పాట్లు చేసిన మిత్రులను మిత్రులను అభినందించారు.

# ఎల్ఆర్ఎస్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) 2020 సంవత్సరంలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎల్ఆర్ఎస్ స్కీం ద్వారా వెయ్యి రూపాయలు చెల్లించి తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నవారు మిగతా ఫీజు చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవాలని బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ స్కీం గడువు ముగుస్తున్నందున గతంలో 1000 రూపాయలు చెల్లించిన వారు, వారి యొక్క రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్, లింక్ డాక్యుమెంట్స్ సమర్పించి మిగతా రుసుము చెల్లించి ల్యాండ్ రెగ్యులరైజేషన్ చేసుకోవాలని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

# సర్వేలు గురుకుల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షునిగా తిరిగి ఎన్నికైన నరేందర్ రెడ్డి









**సంస్థాన్ నారాయణపుర్, జనవరి 19(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల సర్వేలు గురుకుల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షునిగా బూడిద నరేందర్ రెడ్డి తిరిగి ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాదులోని ఓ హోటల్ లో పూర్వ విద్యార్థుల సంఘ సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, కోశాధికారిగా పురుషోత్తం, సంయుక్త కార్యదర్శులుగా విజయరాజు , మోహన్ రెడ్డిలు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... సర్వేలు గురుకుల పాఠశాల విలువను పెంచేలా మరిన్ని కార్యక్రమాలు పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో చేపడతామని తెలిపారు. భవిష్యత్తులో కూడా పూర్వ విద్యార్థులు సర్వేలు గురుకుల పాఠశాల కీర్తిని చిరకాలం కొనసాగేలా ఇలాగే సహకరించాలని విజ్ఞప్తి చేశారు.






# ఘనంగా బంజారా ఎంప్లాయిస్ అసోసియేషన్ నారాయణపుర్ మండలం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

**సంస్థాన్ నారాయణపుర్, జనవరి 19(క్రైమ్ మిర్రర్):** బంజారా ఎంప్లాయిస్ అసోసియేషన్ నారాయణపుర్ మండలం ఆధ్వర్యంలో ఆదివారం రైతు వేదికలో ఇటీవల పదవి విరమణ పొందిన ఉద్యోగస్తులకు, ఇటీవలే నూతనంగా ఉద్యోగంలోకి చేరినటువంటి గిరిజన ఉద్యోగులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రేమ్ సింగ్ డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్, గిరిజన ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వాంకుడోత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బంజారా ఎంప్లాయిస్ అసోసియేషన్ నారాయణపుర్ కమిటీ సభ్యులు కరంటోత్ సురేష్ నాయక్,ఆంగోత్ మధు నాయక్, కెలోత్ మోహన్ నాయక్,ఆ0గోత్ శంకర్ నాయక్, వాంకుడోత్ బన్సిలాల్,కొర్ర జగ్రాం, ఉదావత్ లచ్చిరాం మాట్లాడుతూ... మండలంలోని 28 తండాలలో ఉన్న గిరిజన ఉద్యోగస్తులందరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారనీ, గతంలో తండాలలో హెల్త్ క్యాంప్ నిర్వహించామని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు అసోసియేషన్ ఆధ్వర్యంలో చేస్తామని, అసోసియేషన్ నాయకులు, బంజారాలు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి మండల కేంద్రంలో ఒక కమిటీ భవనం ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు కరంతోత్ భాగ్యనాయక్, ఆంగొాట్ బధ్యానాయక్, పెద్దలు కరెంటు తులసి రామ్ నాయక్, కె.రాములు నాయక్, కె.ఘాసి రామ్ నాయక్, పాండు నాయక్, లక్ష్మణ్ నాయక్ మరియు ఉద్యోగస్తులు, నూతనంగా ఉద్యోగంలో చేరిన గిరిజన ఉద్యోగస్తులు, రిటైర్ ఉద్యోగస్తులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




# కార్పొరేట్ వైద్య సంస్థలు ప్రజాసేవకై అంకితం కావాలి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ చందన చెరువు సమీపంలో ఉచితంగా నిర్వహించిన సృష్టి ఆక్యుపంచర్ నేచరోపతి ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపును ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే య సబితా ఇంద్రారెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని కార్పొరేట్ వైద్య సంస్థలన్నీ ప్రజల అవసరాల కోసం ప్రజల అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు దోహదపడాలని సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల లావణ్య, భూపాల్ రెడ్డి, దిపులాల్ చౌహాన్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు నాయకులు మహిళా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి...!

- గులాబీ పువ్వులు అందజేస్తూ విస్తృత ప్రచారం చేసిన ఎస్సై...!
- ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు...!
- నవాబ్ పేట్ ఎస్సై కే. అరుణ్ కుమార్....!




**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృశ్య ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ బాధ్యతగా నడుచుకోవాలని నవాబు పేట్ ఎస్సై కే.అరుణ్ కుమార్ అన్నారు.రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం నవాబ్ పేట్ మండలంలో వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని ఎస్ఐ కే.అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి వాహనదారులు రోడ్డు నియమాలను పాటించాలని గులాబీ పువ్వులు అందజేస్తూ విస్తృత ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై కే. అరుణ్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు కచ్చితంగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని వారి గమ్యానికి క్షేమంగా చేరాలని చెప్పారు.వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు,కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు.కాబట్టి వాహనం నడిపేట ప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని,కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని,అతివేగం అనర్థదాయకమని,మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు.ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు.ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నవాబ్ పేట్ పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి రద్దు



**క్రైమ్ మిర్రర్, ములుగు(ప్రతినిధి):** అధికారులు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు సర్వేలో ఉన్నందున సోమవారం జరుగు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగినదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించగలరని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వినతులతో రావొద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గ్రామ సభలలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలి

**సంస్థాన్ నారాయణపూర్, జనవరి 19(క్రైమ్ మిర్రర్):** అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ గ్రామ సభలలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న రేషన్ కార్డు సర్వేలలో తమ పేరు లేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందించేలనే లక్ష్యంతోనే సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కోతుల పురం గ్రామంలో రైతు భరోసా సర్వేను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా సర్వే చేపడుతున్న అధికారుల నుండి ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా సర్వే పగడ్బందీగా చేపట్టాలని కొండలు, గుట్టలను గుర్తించి వాటి విస్తీర్ణాన్ని నమోదు చేసి. అనర్హులకు లబ్ధి చేరకుండా అధికారులు పనిచేయాలని సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు పనిచేసే నివేదికలు సిద్ధం చేయాలన్నారు. సర్వే పనులలో అలసత్వం వైస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. 21 నుండి గ్రామసభలను ఏర్పాటుచేసి, లబ్ధిదారులకు ఎంపిక ప్రక్రియను కొనసాగిస్తామని ఆయన విలేకరులకు తెలిపారు. ఆయన వెంట చౌటుప్పల్ ఆర్డీవో వి.శేఖర్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ బి.జయశ్రీ తాహసిల్దార్ ఎం కృష్ణ, ఎంపీడీవో ప్రమోద్ కుమార్, ఎంపిఓ నరసింహారావు, ఆర్ఐ పాండు తదితరులు పాల్గొన్నారు.

ప్రస్తుతం జరుగుతున్న రేషన్ కార్డు సర్వేలలో తమ పేరు లేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందించేలనే లక్ష్యంతోనే సర్వే

కలెక్టర్ హనుమంతరావు



## పోలీసు ఆరోగ్య భద్రత బంద్ ?



**జగిత్యాల జిల్లా బ్యూరో ముస్తాఫా(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో వైద్యం చేయబోమని చెప్పిన దవాఖానలు..!పూర్తిగా బంద్ కానున్న పోలీసు ఆరోగ్య భద్రత వైద్య సేవలు.చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో వైద్య సేవలు నిలిపివేయాలని నిర్ణయించుకున్న దవాఖానలు తమకు చెల్లించాల్సిన బకాయిలపై ప్రభుత్వం 20వ తేదీలోపు స్పష్టత ఇవ్వాలని తెలంగాణ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (టీఎస్ఏహెచ్ఎ) జనవరి 6న ఆరోగ్య భద్రత కార్యదర్శికి లేఖ రాసింది.కానీ, ఇప్పటి వరకూ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని పోలీసు ఆరోగ్య భద్రత విభాగం అధికారులు చెప్పారు. దీంతో ప్రతినెలా నగదు చెల్లిస్తున్నా.. తమవారికి ఆపద వచ్చినప్పుడు వైద్యం చేయించుకోలేకపోతున్నామని ఆవేదన చెందుతున్న పోలీసు కుటుంబాలు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న విద్యార్థులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం అరవింద హైస్కూల్ పూర్వ విద్యార్థులు 2010-2011 చెందిన విద్యార్థులు కన్నుల పండగ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు ఒకప్పుడు జరిగిన పాఠశాలలోని జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు ఇట్టి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జమీరోద్దీన్, జానకి రాములు, నరసింహ, యాదగిరి రెడ్డి, యాదగిరి, కృష్ణ, అనిత, పద్మ ఉపాధ్యాయులు విద్యార్థులు స్వాతి ,సౌమ్య, శ్రీలత, వనిత మణిమాల ,ఊర్మిళ మాధురి, ఎస్ స్వాతి ,ఈ స్వాతి, ఎస్ఎండి సామ్రీన్ ,సువర్ణ, పి.శ్రావణి, కీర్తి, మమత,రామాచారి మధు టి మహేష్ ఉపేందర్ ,సాయి గణేష్ వెంకట్ రెడ్డి,శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఛలో మానుకోట తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరయాత్ర

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ రావు ఆదేశల మేరకు తలపెట్టిన ఛలో మానుకోట తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవయాత్ర ఆదివారం విజయవంతమైంది . ఈ ఛలో మానుకోట ఆత్మగౌరవయాత్ర కు ఖమ్మం జిల్లా వివిధ మండలాల నుండి సుమారుగా 150 ఉద్యమకారులు హాజరయ్యారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 చదరపు గజాల ఇంటి స్థలాన్ని మరియు గృహాన్ని నిర్మించుకునేందుకు 10 లక్ష రూపాయలు సహాయం చేస్తానని ప్రకటించింది . 6 గ్యారంటీల పథకంలో 6వ గ్యారంటీగా ఈ అంశాన్ని పొందుపరిచింది . మిగతా 5 గ్యారంటీల పథకాలను అమలు చేస్తూ ఆ అంశాలను పత్రికా ముఖంగా సమావేశల లో చెప్పడం జరుగుతుంది . 6వ గ్యారంటీ అయిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీని మాత్రం ఎక్కడా కూడా ఏ ప్రజా ప్రతినిధి కూడా ప్రస్తావించడం లేదు . గత ప్రభుత్వం కూడా ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది . అప్పుడు ఉద్యమకారులందరూ తమ బలాన్ని గడిచిన ఎన్నికలలో గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రభుత్వాన్ని గద్దెదించారు . ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకాల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , డోకుపర్తి సుబ్బారావు , పగడాల నరేందర్ , నేలవెల్లి వెంకటేశ్వరావు , భూక్యా శ్రీనివాస్ నాయక్ , రాచమల్ల ఉమా యాదవ్ , రెడ్డిబోయిన వరలక్ష్మి , మోదుగు ఆశీర్వాదం , గోపయ్య గౌడ్ , యాకూబ్ , జగదీష్ , లింగనబోయిన సతీష్ , బట్టు రాజేంద్ర నాయక్ , బెల్లంకొండ నాగేశ్వరావు , బాలిని భాస్కర్ మంజూరు , కామని అనంతలక్ష్మి , స్వరూప , ధనలక్ష్మి , జయ , యకలక్ష్మి , పద్మ తదితరులు పాల్గొన్నారు .



# ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు





**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణంలోని కమ్మెట గ్రామానికి చెందినటువంటి గొల్లగూడ యాదయ్య తండ్రి హనుమయ్య వయసు 50 సంవత్సరాలు గత కొంతకాలంగా అనారోగ్యంతోబాధపడుతున్నారు. వైద్యం కోసం తన యావదాస్తిని తాకట్టు పెట్టి చూయించుకున్న పూర్తిగా కోలుకోలేకపోవడంతో దాతల ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే కమ్మెట గ్రామానికి చెందినటువంటి గొల్లగూడ యాదయ్య 2023 మార్చ్ 19వ తేదీన హిమాయత్ నగర్ నుండి కమ్మెట కు బైక్ పై వస్తుండగా యాక్సిడెంట్ జరిగింది. యాక్సిడెంట్ జరిగిన వెంటనే స్థానికులు అతడిని హాస్పిటల్ కి తరలించగా కోమాలోకి వెళ్లినట్టు, బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయినట్టు డాక్టర్లు తెలిపారు. జూబ్లీహిల్స్ లోని అపోలో హాస్పిటల్లో బ్రెయిన్ సర్జరీ చేయడం జరిగింది. కుడి చేయి కుడికాలు పక్షవాతానికి గురి కావడం తో తీవ్ర మనోవేదన కు గురయ్యారు.హాస్పిటల్ ఖర్చులకై వైద్యం కొరకు తనకు ఉన్న అరఎరం పొలం పూర్తిగా అమ్మి ట్రీట్మెంట్ తీసుకున్నారు. దాదాపు నాలుగు నెలలపాటు హాస్పిటల్లో గడిపి ఇంటికి చేరుకొని ఫిజియోథెరపీ చేయించుకుంటున్నారు. తాను మాట్లాడలేరు,తన పని తాను చేసుకోలేడు, ఇలా గత రెండు సంవత్సరాలుగా నరకయాతన అనుభవిస్తున్నారు. కుటుంబం గడవడమే కష్టంగా మారి ఏదైనా పని చేసుకుందామని తన భార్య అనుకున్న తన భార్య కు నాలుగు ఆపరేషన్స్ కావడం వల్ల తనకు ఆరోగ్యం సహకరించడం లేదు.ఒకవైపు భర్త మంచాన పడటం తో కుటుంబ భారం ఇబ్బంది గా మారి తన బిడ్డల చదువు ఆగమై అన్ని తానే చూసుకుంటుంది. ఎలాగైనా దాతలు ఆర్థిక సహాయం చేసి తన భర్త ప్రాణాలు కాపడాలని కోరుతున్నారు.

Account details: A/C no- 141512010001553, IFSC CODE - UBIN0814156
BRANCH- CHEVELLA, BANK NAME - UNION BANK OF INDIA
ఫోన్ నంబర్ o91 93905 62808



## శిల్పారామం లో అలరించినా వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు...

మాదాపూర్ క్రైమ్ మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం మంచిర్యాల లో శ్రీ శర్వాని కూచిపూడి నృత్యాలయం ను స్థాపించి ఎందరో కళాకారులకి కూచిపూడి నాట్యం లో శిక్షణ ఇస్తున్న డాక్టర్ భార్గవి ప్రేమ్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. గణేశా కౌతం, జతిస్వరం, దశావతర శబ్దం, హిందోళ తిల్లాన, శివాష్టకం, కృష్ణ శబ్దం, స్వాగతం కృష్ణ, కృష్ణ జనన శబ్దం, స్వల్ల జాతి, కృష్ణ ముకుంద మురారి , మంగళం అంశాలను సాయి సహస్ర, మహన్యా, ఆరాధ్య, అనన్య, లాస్య నందిని, ఆధ్య, స్వస్థిరా, హరిణి, రక్షిత, రిప్సిత, మనస్వి, షెర్విని మొదలైన వారు ప్రదర్శించారు. కళాకారులందరికి ప్రశంస పత్రాలు ఇచ్చి సత్కరించారు.


## పోలీసు ఆరోగ్య భద్రత బంద్ ?

**జగిత్యాలజిల్లా బ్యూరో ముస్తాఫా(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో వైద్యం చేయబోమని చెప్పిన దవాఖానలు..!పూర్తిగా బంద్ కానున్న పోలీసు ఆరోగ్య భద్రత వైద్య సేవలు.చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో వైద్య సేవలు నిలిపివేయాలని నిర్ణయించుకున్న దవాఖానలు తమకు చెల్లించాల్సిన బకాయిలపై ప్రభుత్వం 20వ తేదీలోపు స్పష్టత ఇవ్వాలని తెలంగాణ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (టీఎస్ఏహెచ్ఎ) జనవరి 6న ఆరోగ్య భద్రత కార్యదర్శికి లేఖ రాసింది.కానీ, ఇప్పటి వరకూ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని పోలీసు ఆరోగ్య భద్రత విభాగం అధికారులు చెప్పారు. దీంతో ప్రతినెలా నగదు చెల్లిస్తున్నా.. తమవారికి ఆపద వచ్చినప్పుడు వైద్యం చేయించుకోలేకపోతున్నామని ఆవేదన చెందుతున్న పోలీసు కుటుంబాలు.


## జనవరి 21 నుంచి 24 వరకు గ్రామసభలు

### ఎంపీడీవో మేరీ స్వర్ణ కుమారి



**క్రైమ్ మిర్రర్ నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రంలోని 32 గ్రామ పంచాయతీలలో ఈనెల 21 నుంచి 24 వరకు ప్రభుత్వ నిర్దేశించిన నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంశాల పైన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు నాంపల్లి ఎంపీడీవో మేరీ స్వర్ణ కుమారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల ఎంపిక నిరంతర ప్రక్రియ అన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరించ బడతాయని తెలిపారు. ఇట్టి గ్రామ సభలో ప్రత్యేక అధికారులుగా మండల అధికారులు ఎంపీడీవో, తహశీల్దార్, ఎం ఈ ఓ, ఏ ఈ ఆర్ డబ్ల్యూ ఎస్, ఆర్ ఐ, ఏ ఈ ఈ, పి ఆర్ అధికారుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించబ డతాయి. ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరుచు కోవాలని ఎంపీడీవో మేరీ స్వర్ణకుమారి ఒక ప్రకటనలో కోరారు.

## రావిర్యాలలో ఘనంగా ఆర్ ఎస్ ఎస్ శతజయంతి వార్షికోత్సవం

### ఆర్ ఎస్ ఎస్ అంటే దేశ రక్షణకై పోరాటం చేసే ఒక ఆయుధం

### ప్రతి ఒక్కరిలో దేశభక్తి, మానవత్వన్ని కలిగి ఉండాలి : అప్పల ప్రసాద్ జి

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్ )** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం రావిరాల శాఖా ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ గత 99 సంవత్సరాలు ముగించుకొని 100 సంవత్సరాలు పూర్తి చేసుకొంటున్న సందర్భంగా రావిర్యాల శాఖా ఆధ్వర్యంలో వార్షికోత్సవం రావిర్యాల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అఖిల భారత సమరసతా కళా విభాగ కన్వీనర్ అప్పల ప్రసాద్ జి వక్తగా హాజరైనారు. ముఖ్య అతిధులుగా ఆలేటి బాబయ్య, నరేందర్ జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్త అప్పల ప్రసాద్ జి మాట్లాడుతూ.శాఖ ఆధారంగా హిందూ సమాజాన్ని జాగృతం చేస్తుంది. "సంఘ శాఖ"అంటే కేవలం ఆటలాడుకునే, సంచలన్ చేసే స్థలం మాత్రమే కాదు. మంచివారి సంరక్షణ కోసం పలికిన ఒక ధైర్యవచనంలాంటిదని అన్నారు యువకులలో దేశభక్తి. మంచి నడవడిక మరియు వారిలో సంస్కారాన్ని నింపే వేదిక. సమాజానికి అకస్మాత్తుగా వచ్చే ఆపదలు, సంకటాలలో త్వరితంగా,ఏమాత్రం వివక్షత లేకుండా సహాయం అందించే స్ఫూర్తి కేంద్రం, మహిళల్లో నిర్భయత్వానికి, మంచి ఆచరణకు అభయహస్తాన్నిచ్చేదని సూచించారు సమాజ జీవనంలోని విభిన్న రంగాలకు యోగ్యమైన వ్యక్తులు లభించటానికి సరైన శిక్షణనిచ్చే పాఠశాలలాంటిది సంఘ శాఖ అప్పాల ప్రసాద్ జీ అఖిల భారత సమరసతా కళా విభాగ కన్వీన అన్నారు. రాబోయే తరాలకు హిందూ సమాజాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలం ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు, గ్రామ యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.